నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) నకిరేకల్ నియోజకవర్గ శిక్షణా తరగతుల ఈనెల 3న నకిరేకల్ పట్టణంలోని కెఆర్ ఆడిటోరియం నర్రా రాఘవరెడ్డి భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ తరగతులకు కేతేపల్లి, నకిరేకల్, శాలిగౌరారం మండలాల పార్టీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, ప్రజాసంఘాల నిర్మాణం, అంశాలపై పార్టీ రాష్ట్ర నాయకులు వివరిస్తారని తెలిపారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించండి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



చండూరు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నాలుగు నెలల జీతాలు, 12 నెలలుగా పీఎఫ్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పలువురు పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ తమకు నాలుగు నెలలుగా వేతనాలు లేక కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నావని ఆవేదన వ్యక్తం చేశారు.తమ గోడును అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.అప్పులు చేసి, పస్తులు నుండి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామన్నారు. అధికారులు స్పందించి వెంటనే తమ జీతాలు అకౌంట్‌లో వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపర్తి చిన్న వెంకన్న, కార్యదర్శి కత్తుల సైదులు, ఉపాధ్యక్షుడు నల్లగంటి లింగస్వామి, కోశాధికారి లఫంగి నాగరాజు, కలమ్మ, చంద్రమ్మ అలివేలు, రవణమ్మ, యాదయ్య, రమేష్, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

10న కార్మికుల కోర్కెల దినం పాటించాలి

- జిల్లా, మండల, పట్టణ పారిశ్రామిక కేంద్రాలలో ఆందోళనలు చేయాలి
- విలేకరుల సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 10న కార్మికులు కోర్కెల దినంగా పాటించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఈ నెల 10న కోరికల దినంగా పాటించి అన్ని జిల్లా మండల పట్టణ కేంద్రాలతో పాటూ పారిశ్రామిక వాడల్లో ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనిస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కొత్త కార్మికుల చట్టాలను రద్దు చేయాలన్నారు. బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని ఉపసంహరించుకోవాలని సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయా రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవో ఐదును సవరించాలన్నారు. మల్టీ పర్సన్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అప్పటివరకు ఏపీలో మాదిరిగా సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సంక్షోభంలో ఉన్న పవర్ లూమ్, చేనేత పరిశ్రమలను ఆదుకోవాలని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ ఇవ్వాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. వీటితోపాటు అనేక డిమాండ్ల సాధన కోసం 10న చేపట్టే ధర్నా నిరసన కార్యక్రమాలలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు చారి తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్నోళ్లను ఆదుకుంటా

- ప్రజాదర్బార్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండడెస్క్



అండదండ లేని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తన లక్ష్య మని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ రకాల సమస్యల ఫిర్యాదులను నేరుగా మంత్రికి అందజేశారు. మంత్రి ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, జిల్లా కలెక్టర్‌ను తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అంతేకాక సంబంధిత అధికారులకు అక్కడ నుండే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడుతూ ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. వ్యక్తిగత సమస్యలు ఆరోగ్య నిమిత్తం ఆర్థికసాయం కోరగా పలువురికి తక్షణ ఆర్థిక సహా యాన్ని అందజేశారు.విద్యార్థులకు పాఠశాలల, కళాశాలల్లో సీట్లు, ఆరోగ్యం ఇతర వివిధ సమస్యల పిటిషన్లను ఆయన సానుకూలంగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఆర్డీఓ రవి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

- మోడీ బాధ్యత వహించి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నీట్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని దీనికి ప్రధాని మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆ సంఘం డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 5న ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. దీనికి మోడీ బాధ్యత వహించి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. బీహార్‌లో రూ.34 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని బీజేపీ మోడీ ప్రభుత్వంపై వారు మండి పడ్డారు. నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందని, నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని స్పష్టంగా అర్థం అవుతున్నదని అన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే.. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా అర్థమయితున్నదని అన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థులకు, దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ లినల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ శంకర్‌లి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల వేములపల్లి మండల కార్యదర్శి వీరన్న సంపత్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మణి ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న సిపాయి అనిల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్గొండడెస్క్



ఆర్టీసీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ పట్టణంలో టీజీఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను నల్లగొండ డిపో ముందు ఆవిష్కరించి కార్మికులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేసే పెన్షన్ కుదించే చర్యలు విడనాడాలన్నారు.2014లో హయ్యర్ పెన్షన్ రిజెక్ట్ చేయబడ్డ 7373 మందికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్ నోటీస్ లెక్కల షీటును కార్మికులకు ఇవ్వాలని ఆ నోటీసు తోపాటు చట్ట ప్రకారం పెన్షన్ ఎంత వస్తుందో తెలియజేయాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు వెలవరించి నేటికీ 20 నెలలు గడిచిందని తీర్పు అమలు చేయడంలో ఈపీఎఫ్, ఆర్పిఎఫ్ లు అనేక సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత మూడు నెలల గడువు లోపల చెల్లించవచ్చు ని సర్క్యులర్ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం 60 నుండి 70 రోజుల సమయం మాత్రమే ఇవ్వడం వల్ల కార్మికులు డబ్బులు చెల్లించే అవకాశం కోల్పోతున్నారని అన్నారు. డిమాండ్ నోటీసులు ఏ లెక్కల ఆధారంగా లెక్కించారో ఆ లెక్కలు కార్మికులకి ఇవ్వడం లేదు. తమకు వచ్చిన డిమాండ్ నోటీసులో డబ్బులు చెల్లిస్తే తనకు పెన్షన్ ఎంత వస్తుందో తెలియడం లేదని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషన్ దృష్టికి సిఐటియు తీసుకువెళ్లిందని గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల పెన్షన్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రీజియన్ ఉపాధ్యక్షులు ఆర్. శ్యామ్‌సుందర్, లింగయ్య, రాములు, శంకర్, యాదయ్య పాల్గొన్నారు.

నమ్మకం కలిగించేలా విద్యాబోధన ఉండాలి

- ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ దెస్క్



ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేల ఉపాధ్యాయులు బోధనా విధానాలు అనుసరించాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, భవిత కేంద్రాలను సందర్శించి విద్యార్థుల నమోదు హాజరులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, సమాజ సభ్యులు తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి విద్యా హామీ ఇవ్వాలన్నారు. విద్యార్థులను నమోదు చేయించుటకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని రకాల భౌతిక వసతులు సమకూర్చలన్నారు. విద్యార్థుల నమోదు పెంచినట్లయితే ప్రభుత్వ పాఠశాలల మనుగడ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ ఆంగ్ల మాధ్యమంలోనే విద్యా బోధన చేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించి తల్లిదండ్రుల ఆదరాభిమానాలు చూరగొనాలన్నారు. భవిత కేంద్రాల నందు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను పరిశీలించి మానసిక శారీరక మార్పుల అనంతరం సాధారణ విద్యార్థుల వలె తరగతులలో కూర్చోబెట్టి విధముగా చూడాలని ఆదేశించారు. అంగవైకల్యం గల విద్యార్థులను ఆదరించి వారి మానసిక స్థాయిని మెరుగుపరిచి ప్రోత్సహించాలన్నారు. వారి వెంట మండల పరిషత్ అధ్యక్షులు పుట్టల సునీత కృపయ్య, జడ్పిటీసి ఇరుగు మంగమ్మ ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధిని శశిధర్ రెడ్డి, ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య ప్రణీత రెడ్డి, మండల విద్యాధికారి ఏంఇఒ బాలాజీ నాయక్, నాగరాజు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-నల్గొండడెస్క్

వైద్యో నారాయణ హరిః ఏ జీవికైనా ప్రాణం పోసేదిఅమ్మ, అదే జీవి అనారోగ్యం పాలైతే ఔషధాన్ని ఇచ్చి పునర్జన్మను ప్రసాదించేది వైద్యుడు అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా చండూరు పట్టణంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్థానిక డాక్టర్లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో ఏడవ నెల సరుకులు డాక్టర్ల చేత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో, మా కుటుంబ సభ్యులంతా ఆలోచించి తీసుకున్న నిర్ణయమన్నారు.భవిష్యత్‌లో మరెన్నో సేవా కార్యక్రమాలను గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ నర్సింహ, డా.రవి, డా. వెంకట్, డా.రాంప్రసాద్, చేనేత పరిరక్షణ సమితి అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ముషిని సమత, కోడి ప్రీతి, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ పాల్గొన్నారు.

8న సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-నిడమనూరు

ఈనెల 8న నిడమనూరులో నిర్వహించే సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను కోరారు. సోమవారం జరిగిన సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా పార్టీ శ్రేణుల్లో రాజకీయ చైతన్య కల్పించేందుకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మతోన్మాద విధానం నేటి సమాజంలో సామాన్య ప్రజలపై తీవ్రప్రభావం చూపుతుందని, సమస్యల దృష్టి నుంచి ప్రజలను మళ్ళించడానికి పాలకులు వివిధ రూపాలను ఎంచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురువయ్య కోదండ చరణ్ రాజ్ శివ ముత్యాల కేశవులు బాల నారాయణ వింజమూరు పుల్లయ్య శ్రీను పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చింతపల్లి



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని కురుమేడు గ్రామంలో నిర్వహించిన భవననిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో పాల్గొని వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక చట్టాలను 44 కోడ్‌గా ఉన్న కార్మిక చట్టాలను 4 కోట్లుగా విధించి కార్మిక జీవితాలను తుంగలో తొక్కిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మీసేవలో తంబు సిస్టాన్ని తొలగించాలని నిజమైన కార్మికులకు వేలిముద్రలు పడక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఓటిపి ద్వారా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులుశ్రీశైలం, వ్యవసాయ కార్మిక మండల కోశాధికారి సాంబార్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా పెంటమల శేఖర్, కార్యదర్శిగా నక్కల గోని శ్రీను, కోశాధికారిగా గోరేటి యాదయ్య, ఉపాధ్యక్షులుగా కురుమేటి శ్రీరాములు, కూన పరమేష్, సహాయ కార్యదర్శిగా గోరేటి కోటి, బెల్లంకొండ శ్రీనివాస్, అయితే పాక సుభాష్, మరో 20 మందితో కౌన్సిల్ తో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఆహ్లాదమా.. నీవెక్కడ ?

- నిరుపయోగంగా సాగర్‌లోని పార్కులు
- పార్కులకు నిత్యం తాళాలు
- మందు బాబులకు అడ్డాగా పార్కులు
- పార్కులకు పూర్వవైభవం తీసుకురావాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ కాలనీలోని ఆహ్లాదం పంచే పార్కులు అరకొర వసతులతో స్థానికులకు పర్యాటకులకు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రజలకు సాంత్వన చేకూర్చలేక దిగారు పడుతున్నాయి. నిర్వహణ కొరవడి నీరు కారుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరని పరిస్థితి. పార్కులను ప్రజలకు అనువుగా తీర్చిదిద్దాల్సిన అవశ్యకత అధికార యంత్రాంగం పై ఉంది నాగార్జునసాగర్‌లోని పార్కులకు గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వాటి నిర్వహణ లేకపోవడం నిత్యం తాళంవేసి ఉండడం వలన సుదూర ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు, స్థానికులకు పనికి రాకుండా పోతున్నాయి. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం సమయంలో పరిసరాలలో శివుడి పార్కు, పిల్లర్ పార్క్, బ్యాంక్ పార్కు, చిల్డ్రన్ పార్కు, లాంచీ స్టేషన్ వద్ద గల డౌన్ పార్కు, లాల్ బహదూర్ పార్కు అనేక రకాల పార్కులు నిర్మించి పటిష్టంగా నిర్వహణ బాధ్యతలు చేయడం వలన పార్కులు చాలా కాలం వరకు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అనంతరం అధికారుల నిర్లక్ష్యం వలన సరైన నిర్వహణ లేకపోవడంతో పార్కులు పూర్తిగా పాడైపోయి స్థానికులకు పర్యాటకులకు అందుబాటులోకి లేకుండా పోయింది. శివుడి పార్కు నాగార్జునసాగర్ డ్యాంకు పక్కనుండి దిగువకు ఉంటుంది ఈ పార్కు మైసూర్‌లో గల బృందావనం పార్కు నమూనాతో నిర్మించారు. శివుడి తలామీద నుండి నీళ్లు పడుతూ పార్కు మధ్య నుండి దిగువకు ప్రవ హిస్తూ అద్భుతంగా ఉంటుంది. హిల్ కాలనీలోని లాల్ బహదూర్ పార్కు స్థానికులు వాకింగ్ కు అనువుగా ఉండేది. ప్రజలకు ఉపయోగ లేకపోయినా అధికారులకు, ఉద్యోగులకు నిర్వహణ పేరిట జీతభత్యాలు పొందుతున్నారు. చిల్డ్రన్ పార్కు డ్యాం భద్రతలో ఉన్నందున మిగతా పార్కులకు పర్యాటకులకు స్థానికులకు అందుబాటులో తేవాలని ప్రజలు కోరుతున్నారు.



పార్కులను అంతుబాటులో తేవాలి: బెంట్ మల్లి

ఆహ్లాదాన్ని పంచే పార్కులు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు మందు బాటిళ్లతో దర్శనమిస్తున్నాయి. సాగర్‌లోని పార్కులు స్థానికులకు అందుబాటులో తేవాలని కొన్ని పార్కులలో ఆకతాయిలు మద్యం సేవిస్తూ రాత్రి వేళలో ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పార్కులలో పిచ్చి మొక్కలు పెరిగి పర్యాటకులకు, స్థానికులకు అందుబాటులోకి లేకుండా పోయాయి. గత ప్రభుత్వంలో పార్కులు అభివృద్ధికి నోచుకోలేదు ఈ ప్రభుత్వం హయాంలో నైనా పార్కులకు పూర్వ వైభవం తీసుకురావాలి.

నూతన మొబైల్‌షాప్‌ను ప్రారంభించిన కౌన్సిలర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్ కాలనీలో నూతన మొబైల్ షాప్‌ను స్థానిక కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారంలో బాగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అదాసు విక్రమ్, కాంగ్రెస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, జంగయ్య, ముజీబ్, బిచ్యాలు, శౌరి నాయక్, పాండు, దేవుజా, నాగ, దస్రు, సైదా పాల్గొన్నారు.

చిక్కండ సాలయ్య మృతి చాలా బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చిక్కొండ సాలయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుంభం శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాదిరి శ్రీశైలం,నాదిరి నర్సింహ, చిక్కొండ సత్తయ్య,జడ రాములు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని స్వయంభు కాళికా మాతా దేవాలయ నూతన కమిటీని సోమవారం కమిటీ ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, గౌరవ సలహాదారులుగా బ్రహ్మదేవర రవిశంకర్, కందాల లక్ష్మీనారాయణరెడ్డి, గర్రె మురళి, ప్రధాన కార్యదర్శిగా గోగికార్ పరమేష్, ఉపాధ్యక్షులుగా చెంచల యాదగిరి, పగిళ్ల వెంకన్న, ఏసబయిన యాదయ్య, మేకల దేవయ్య, బచ్చు శ్రీనివాస్, కోశాధికారిగా లగిశెట్టి సత్యనారాయణ, సహాయ కోశాధికారిగా అప్పం సతీష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా బండ గొర్ల సుజాత, చిరంజీవి, ఏసబోయిన కొమరయ్య, పోతుల రాములు, పందిరి పద్మ, బంటు సైదులు, కాటబత్తుల రమేష్, ఆకుల దుర్గమ్మ తో పాటు 22 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.అనంతరం ఈనెల 21న స్వయంభు కాళికామాతా బోనాల పండుగను నిర్వహించాలని నిర్ణయించారు.

ప్రజావాణికి వినతుల వెల్లువ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండల నలమూలల నుండి అర్జీదారులు తరలివచ్చి ప్రజావాణిలో తమ సమస్యలను విన్నవించుకుని వినతలు అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 113 వినతులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా ధరణి, భూసమస్యలు, భూసర్వే, ఫౌతి, ఆస్తితగదాలు, పింఛన్లు, డబుల్ ఇళ్లకు సంబంధించినవి, పంట రుణాలు, వైద్యం, మున్సిపల్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ, ఎస్సీ సంక్షేమం తదితర శాఖలకు సంబంధించినవి మరికొన్ని వినతులు వచ్చాయన్నారు. ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ప్రజావాణికి హాజరు కానీ అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయకుమార్, మండల అభివృద్ధి అధికారి సునీత, మండల ప్రత్యేక అధికారి సక్కుబాయి, ఎంపీ ఓ ప్రవీణ్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ అనిల్, సర్వేయర్ రతన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంఉపాధిని ఎంచుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

యువత చదువుతోపాటు ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధిని ఎంచుకోవాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులోని నూతనంగా ఏర్పాటు చేసినటువంటి డిఆర్ మల్టీ కొసిన్ రెస్టారెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. నాణ్యతతో కూడినటువంటి ఆహారాన్ని అందించాలని అన్నారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు ఎంపీపీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊటుకూరు వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, ఇస్లావత్ శంకర్ నాయక్, రాజు నాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్య నాయక్, ఏ కుల సురేష్, బక్కలయ్య రెస్టారెంట్ నిర్వాహకులు దూదిమెట్ల యాదగిరి, సురేష్, కృష్ణ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చందుపట్లలో రేషన్ దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో రేషన్ దుకాణం వన్ డీలర్‌గా నూతనంగా ఎంపికైన కొల్లు మహేష్ ఆధ్వర్యంలో ఆ దుకాణాన్ని ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యావసరాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మలిగిరెడ్డి రంగారెడ్డి, రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మునీందర్ రావు, రేషన్ డీలర్స్ డివిజన్ అధ్యక్షులు సాజిద్, రెండవ రేషన్ సెంటర్ డీలర్ జిల్లా శ్రీను,బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, కొత్త పెల్లి సైదులు, టంగుటూరి సైదులు, కొత్తపల్లి ఎల్లయ్య, చింతామల్ల భరత్, టంగుటూరి చిన్న సైదులు దొంగల మల్లేష్, సలీం, దొంగల నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన మల్లెపాక శ్రీను కుమార్తె సాయి శ్రీజ పైచదువుల నిమిత్తం సోమవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ బహూకరణ



నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జూలై 1 సోమవారం బ్యాంకీడే సందర్భంగా కంప్యూటర్ ప్రింటర్‌ని సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా కోదాడ ఎస్బిఐ నాలుగు బ్రాంచ్‌ల మేనేజర్లు కలిసి పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మేనేజర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులకు అందే సాయం మాకు ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. ఇట్టి అవకాశం ఉపయోగించుకునీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్లు సందీప్ కుమార్, వీరస్వామి ,మౌనిక, కార్యాలాల్ పటేల్, పాఠశాల హెచ్ఎం తల్లాడ శ్రీనివాసరావు, ఏఏపీసి కమిటీ చైర్మన్ జిల్లా అరుణ, పాఠశాల దాత వంకాయలపాటి రమేష్, ఉపాధ్యాయ బృందం అశోక్ రెడ్డి, లక్ష్మీనరసయ్య, ఉపేందర్ విజయ్ కుమార్ ,వెంకటరత్నం, వేణు, ఎల్లయ్య, శ్రీధర్ నాగేశ్వరరావు రజిని పాల్గొన్నారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా జాతీయ డాక్టర్స్‌డే



సూర్యాపేటలో..

నవతెలంగాణ-సూర్యాపేట

వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనదని, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు 24 గంటలు అందుబాటులో ఉండే నిజమైన హీరోలు డాక్టర్లు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్‌లో జరిగిన జాతీయ డాక్టర్స్‌డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. లాభాపేక్షగా చూడకుండా సేవా మార్గంలో వైద్య వృత్తి ఉండాలన్నారు. సమాజంలో గురువుల తరువాత ప్రజలు చేతులెత్తి దండం పెట్టేది ఒక్క డాక్టర్లకేనని అన్నారు. అనంతరం జూనియర్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు.ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జె, నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుమన్, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..

తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మనిస్తాడని వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి ఎన్నారై క్లబ్ అధ్యక్షులు తల్లాడ శ్రీనివాస్ తెలిపారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ల సేవలను కొనియాడారు. బిధాన్ చంద్ర రాయ్ జూలై 1, 1882లో బీహార్ రాష్ట్రంలోని బంకీపూర్ లో జన్మించి జూలై 1, 1962లో అనగా సరిగ్గా 80వ ఏట పరమపదించినారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను పురస్కరించుకొని డాక్టర్స్‌డేని పట్టణములోని ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అద్భుతమైన సేవలు అందిస్తున్న కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రేమ్ కుమార్, ఆయన సతీమణి డాక్టర్ బెల్లంకొండ ప్రియాంకలతో పాటు ఆర్థోపెడిక్ విభాగములో అనితర సాధ్యమైన సేవలు అందిస్తున్న డాక్టర్ మీలా సందీప్, అదే విధంగా గత అనేక సంవత్సరాల నుండి సూర్యాపేట ప్రజలకు సేవలు అందిస్తూ అందరికీ సుపరిచితులైన డాక్టర్ రామచంద్రనాయక్, ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 24 గంటలు సేవలు అందిస్తున్న జనరల్ ఫిజీషియన్ డాక్టర్ క్రాంతి,డాక్టర్ రమేష్, ఫిజియోథెరపీలో సేవలు అందిస్తున్న డాక్టర్ సతీష్ డాక్టర్ సరితలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి మిరియాల వెంకటేశ్వర్లు, కలకోట లక్ష్మయ్య, వేణుమాధవ్, బిక్కుమల్ల కృష్ణ, విద్యాసాగర్, బ్రహ్మయ్య, సూరయ్య, వెంకన్న, విద్యాసాగర్ , సోమయ్య, బెల్లంకొండ రామ్మూర్తి పాల్గొన్నారు.

లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో..

రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని లయన్ కంటి ఆసుపత్రి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా సోమవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో మొక్కలు నాటిన అనంతరం లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి సెక్రటిరి ఉప్పల రాజేంద్రప్రసాద్, కోశాధికారి చిలుముల శ్రీనివాసడ్డి, ఉపాధ్యక్షులు నూకల వెంకటరెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్‌రావ్, జాయింట్ సెక్రటరీ ఈగా దయాకరుప్తా, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ పటేల్ నర్సింహ్మారెడ్డి, పీఆర్డీఓ రాచర్ల కమలాకర్, ఇసి సభ్యులు తోట శ్యాంప్రసాద్, పెండెం చంద్రశేఖర్, పోలెబోయిన నర్సయ్య యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శరీనాథ్, కోశాధికారి మీలా వంశీలతో పాటు దేవిరెడ్డి రవీందర్రెడ్డి పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

గుండె సంబంధిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్వి ఆసుపత్రి ప్రముఖ కార్డియాలజీ డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్

ఈసీజీ, 2డిఇకో పరీక్షల ద్వారా గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులను ముందుగా గుర్తించి జాగ్రత్త పడవచ్చని ఆర్వి ఆసుపత్రి ప్రముఖ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్వి ఆసుపత్రిలో రూ.3 వేలు ఖర్చు అయ్యే ఈసీజీ, 2డిఈకో, రక్త, బీపీ, షుగర్ పరీక్షలను రూ.999లకే నిర్వహించి మాట్లాడారు. గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ప్రియాంక, జనరల్, సర్జన్ డాక్టర్ శాంత్, క్రిటికల్ కేర్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

తిరుమలగిరి: డాక్టర్స్‌డేను పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మరియు స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో తిరుమలగిరి మండల కేంద్రంలోని డాక్టర్స్ అందరికీ ఘనంగా సన్మాన కార్యక్రమంతో పాటు స్టార్ హాస్పిటల్‌లో ఉచిత ఓపి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆరోగ్య మరియు వైద్యాధికారి చాటర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ కోటాచలం హాజరయ్యారు. వారితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి డాక్టర్ మల్లెల వందన, స్టార్ హాస్పిటల్ డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ విజయేందర్, డాక్టర్ అనిల్, డాక్టర్ రాజ్, గ్రామీణ వైద్యులు రామచంద్రన్ గౌడ్, గిరి గౌడ్, సుందర్, చంద్రారెడ్డిలను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశ్, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ డాక్టర్ రమేష్, కాకి వెంకట్ రెడ్డి, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, పద్మారెడ్డి, అయిత శ్రీనివాస్, స్టార్ హాస్పిటల్ డైరెక్టర్ అంబేద్కర్ మరియు సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్వైజర్ స్వరూప కుమారి, నర్సింగ్ ఆఫీసర్ సుభద్ర, నరసింహారెడ్డి, తేజస్ రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్: వైద్యో నారాయణ హరి, వైద్యులు దేవుళ్లతో సమానమని ఇది అక్షర సత్యమని హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు డాక్టర్ పుష్పలతను బస్తీ దవాఖానా వైద్యులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వాణిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్వైజర్ పద్మ ఆరోగ్య సిబ్బంది, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఎల్‌టి రమేష్ జ్యోతి, వాణి, సంతోషి, ప్రశాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్నగర్: డాక్టర్స్‌డేని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లను వరల్డ్ హ్యూమన్ రైట్ లేబర్ సొసైటీ అధ్యక్షుడు కంటు నాగరాజు ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్ చైర్మన్ వెంకీ సోషల్ సర్వీస్ యాక్టివ్ నెంబర్ ఆవులపాటి శ్రీనివాస్, గుండా గోపి ఆధ్వర్యంలో వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ డాక్టర్ శివప్రసాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కరణ్ కు మరికొంతమంది డాక్టర్లకు ఈ సందర్భంగా సన్మానం చేశారు.



కులరహిత సమాజాన్ని స్థాపించాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నేటికీ సమాజంలో కొనసాగుతున్న కుల అసమానతలను తొలగించి కుల రహిత రైతుసమాజాన్ని స్థాపించేందుకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కిరాణం అండ్ ఫాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్‌లో ఆదివారం నుంచి జరుగుతున్న కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో కులం పేరుతో అవమానాలు జరగడం సిగ్గుచేటన్నారు. నేటికీ అక్కడక్కడ జరుగుతున్న కులం పేరుతో జరుగుతున్న బంధనాలను తెగ్గొట్టడం కోసం కెవిపిఎస్ దళితులందరినీ ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రయోజనాల కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని దేశంలోని మనువాద పాలకులు మార్చాలని కుట్రలు చేయడం దుర్మార్గం అన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా చూస్తున్న పాలకులు దళితవాడలను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలో దళితులకు పొందుపరిచిన హక్కులు, చట్టాలు పకడ్బందీగా అమలు చేసినప్పుడే అంబేద్కర్ ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ శిక్షణ తరగతులలో రెండో రోజు మతం,మతోన్మాదం సబ్జెక్టు పై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ లు మాట్లాడి కెవిపిఎస్ పోరాటాలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, దుర్గారావు, మీసాల వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి, టేకుల సుధాకర్, జిల్లా నాయకులు ఇరుగు రమణ, దిరేపల్లి వెంకటేశ్వర్లు,జిల్లెపల్లి సురేష్,బోలికొండ సురేష్, దేవరకొండ గిరి, పిట్ట శ్రీను,అబ్రహం,సాయి, ఉప్పలయ్య, సలీం ప్రజా సంఘాల నాయకులు వేల్పుల వెంకన్న,జె.నరసింహారావు, వీరబోయిన రవి,చినవంగి నరసయ్య,వినోద్ నాయక్ పాల్గొన్నారు.

డీఈవోపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు వినతిని అందజేసిన జర్నలిస్టులు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రయివేటు పాఠశాలల అక్రమాలను దృష్టికి తీసుకెళ్లినా స్పందించని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ.. జిల్లా జర్నలిస్టులు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. చివ్వెంల మండలం బీబీగూడెంలో అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాలను నడుపుతున్నారని, నిర్మాణంలో ఉన్న భవనంలో పాఠశాల నిర్వహించడంతో విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు జర్నలిస్టులు దృష్టికి తీసుకొని రాగా ఈ విషయం వారు డీఈవోకు తెలిపారు. కానీ డిఈవో నిర్లక్ష్యంగా వ్యవహరించంతో పాటు పాఠశాల యాజమాన్యంకు సమాచారం చేరవేసినట్లు తెలయడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, టై, బెల్టులు, ఇతర వస్తువులు విక్రయిస్తున్నారని డీఈవోకి తెలిపామన్నారు. పాఠశాలలో పుస్తకాల అమ్మడానికి పర్మిషన్ లేదని, ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని కోరారు.

ఉపాధి కూలీలకు ప్రమాద బీమా కల్పించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవోకు శ్రీనివాస్ కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు పనిచేసే చోట ప్రమాదవశాత్తు మరణించినట్లయితే రూ.25 లక్షల బీమా, అంగవైకల్యం కలిగినట్లయితే 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్రం ఉపాధి హామీ పథకం ఎత్తివేయాలని కుట్ర పన్నుతుందన్నారు కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలన్నారు మౌలిక వసతులను కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు నాయకులు రావుల సత్యం జడ వెంకన్న మే రెడ్డి పాపిరెడ్డి దొంతగాని సత్యనారాయణ జక్కుల రమేష్ కొట్టు బాబు పాల్గొన్నారు

అర్హత లేని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో అర్హత లేని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలను అక్రమ పద్ధతిలో ఎంప్యానల్లో చేర్చారని, అర్హత లేని ఏజెన్సీలను రద్దు చేసి అర్హత గల ఏజెన్సీల సర్వీస్‌లను రెన్యూవల్ చేయాలని జిల్లా అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల నిర్వాహకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అక్టోబర్లో జిల్లాలోని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలను ఎంప్యానల్లో చేర్చుటకు టెండర్ నిర్వహించారని, ఈ టెండర్లో 40 ఏజెన్సీలు దరఖాస్తు చేసుకోగా 36 ఏజెన్సీలను అర్హుల గుర్తించారని తెలిపారు. అయితే జిల్లాలో అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించిన వెంకటరెడ్డి, ప్రస్తుత ఎంప్లాయిమెంట్ అధికారి అక్బర్ అలీబ్ టెండర్ పాల్గొనని శ్రీ షిరిడిసాయి, ఏకలవ్య, కేకేఆర్ ఏజెన్సీలను కూడా ఇటీవల ఎంప్యానల్ చేర్చి తమ వద్ద సర్వీసును అక్రమంగా వారికి అంటకట్టారనీ వారు తెలిపారు. అక్రమపద్ధతిలో ఎంప్యానల్లోకి వచ్చిన ఏజెన్సీలను రద్దు చేయాలని కోరారు.

సీఎస్ఆర్ నిధుల దుర్వినియోగంపై వినతి

నవతెలంగాణ-చింతలపాలెం

ప్రజావాణిలో సీఎస్ఆర్ ఫండ్స్ నిధుల దుర్వినియోగంపై విచారణ కోరకు తాసీల్దార్ సురేందర్ రెడ్డికి దరఖాస్తు చేసినట్టు వీరంరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని చేట్టినాడు (అంజనీ) పరిశ్రమకి సంబంధించిన సిఎస్ఆర్ ఫండ్స్ విషయంలో ప్రతి సంవత్సరం 20 నుంచి 50 లక్షల రూపాయల వరకు తప్పుడు ఖర్చుగా చూపిస్తోందని ఆరోపించారు. నిధులకు సంబంధించిన దుర్వినియోగ పత్రాలను దరఖాస్తు ఫారంతో పాటు జత చేర్చడం జరిగిందని వెంటనే స్పందించి చేట్టినాడు (అంజని) పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గరిడేపల్లి

కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఈట సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పెండెం నరేష్(40) మండల కేంద్రానికి చెందిన మేకపోతుల స్వప్నతో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది గత కొంత కాలంగా భార్య స్వప్న మధ్య గొడవలు జరగడంతో ఇరువురు వేరు వేరు గా ఉంటున్నారు. జూన్ 19న భార్య స్వప్న, అత్త మామలు మేకపోతుల సైదులు, అంజమ్మలు నరేష్ ఇంటికెళ్లి విడాకుల నోటీస్‌పై సంతకం పెట్టమని కొట్టడంతో నరేష్ అవమానానికి గురైన మనస్థాపం చెంది ఆదివారం రాత్రి ఇంటి నుండి బయటికి వెళ్లి గ్రామ శివారులోని మామిడి చెట్టుకి మోటర్ కేబుల్ వైరుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి తల్లి పెండెం యల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈట సైదులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యస్ కె యాకూబ్



నవతెలంగాణ-గరిడేపల్లి

అబ్బిరెడ్డిగూడెం టు గరిడేపల్లి మెయిన్ రోడ్డు వరకు పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యస్ కె యాకూబ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం ప్రధాన రహదారిని ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రత ప్రభుత్వ హయాంలో అనేక సార్లు ఎమ్మెల్యేకి కలెక్టర్‌కి అధికారులకి దృష్టికి తీసుకుపోయినా.. హామీ ఇచ్చారు తప్ప అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుభాష్ నగర్ వెళ్లే ఈ రోడ్డు సర్వారం లింగగిరి నుండి హుజూర్నగర్‌కి లింగగిరి అమరవరం నుండి మఠంపల్లికి కూడా గతంలో హైదరాబాద్‌కి ఆర్టీసీ బస్సు నడిచేదని రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ కూడా ఆగిపోయిందని అన్నారు. వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఈ వాగుపై ఉన్న కల్వర్టుని బ్రిడ్జిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య దావల్జీ పిండం సోమయ్య నర్సిరెడ్డి బాలయ్య కోటయ్య పురుషోత్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయ అధ్యక్షునిగా హనుమారెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

దొండపాడు గ్రంథాలయ అధ్యక్షులుగా వి.హనుమారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సోమవారం నూతనకమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు వి. హనుమారెడ్డి, ఉపాధ్యక్షుడు దాసరి కరుణాకర్, కార్యదర్శి బత్తుల జోజప్ప, ట్రెసరర్ కుంటిగొర్ల సైదులు డైరెక్టర్లుగా పి.నరసింహారెడ్డి, కొత్తపల్లి శివ, రేపాల రవికుమార్, గాలి గురుసాయి, దొంగలనాగవేను, కటికర్ల సాయి, పోతుల గోపిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏక రూప దుస్తువుల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం 21 వ వార్డు కౌన్సిలర్ గాయత్రి భాస్కర్ తో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి విద్యార్థినిలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లతీఫ్ వ్యాయామ ఉపాధ్యాయుడు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-నేరేడుచర్ల

పాత ఇనుము దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై ఏ.రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గత శనివారం రాత్రి 2:30 గంటల సమయంలో నేరేడుచర్లలోని హుజూర్నగర్‌రోడ్‌లో గల పాత ఇనుము షాపు నందు దొంగతనం చేసిన తాళ్లూరి కనకాచారి(34) అను అతనిని ఈరోజు పట్టుబడిచేసి అతని నుండి రెండు మోటార్ సైకిళ్ళు రూ.25 వేల విలువగల పాత ఇనుము సామానులు రికవరీ చేసి అతనిని రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరచడమైనది. ఇతనిపై సరూర్నగర్, మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు.

కంటి హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

మండలం కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఐ కేర్ కంటి హాస్పిటల్‌ను సోమవారం మునగాల ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి హాస్పిటల్స్‌ను ప్రజల దగ్గరకు చేర్చడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెండు స్వాతి,సామాజిక కార్యకర్త గంధం సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. జైపా ల్ రెడ్డి,మాజీ సర్పంచులు కోటే శ్వరరావు,సిహెచ్ ఉపేందర్, కాం గ్రెస్ నాయకులు వుప్పుల జానకి రెడ్డి,ఎలక నరేందర్ రెడ్డి,కె శ్రీనివా స్, కొమ్మ ఈదరావ్, రషీద్, మెడి కల్ రాంబాబు, ఇరుగు ఎల్లయ్య పిడమర్తి గాంధీ, రాము, పాల్గొన్నారు.

ప్రజా అర్జీలపై సత్వరమే స్పందించాలి

- రెవెన్యూడివిజన్,మండల కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలి
- నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజలు అందచేసిన అర్జీలపై సత్వరమే స్పంధించి వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్ బిఎస్. లతతో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో డివిజన్, మండల స్థాయిలో ప్రజలు వివిధ సమస్యలపై చేసుకున్న దరఖాస్తులలో పరిష్కారం కానీ దరఖాస్తు దారునికి ఎందుకు చేయలేకపోయామో వివరాలు తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైనందున రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిదంగా చివ్వెంల మండలం మున్య నాయక్ తండాకు చెందిన వికలాంగురాలు ధరావత్ పద్మ రెండుపడకల ఇల్లు కై దరఖాస్తు పట్టుకొని ఉండగా స్వయంగా కలెక్టర్ తనదెగ్గరికి వెళ్లి దరఖాస్తు స్వీకరించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 67 దరఖాస్తులు, డిపిఓ 06, ఇరిగేషన్ 05, డిఆర్డీఓ 04, మెడికల్ 04 అలాగే ఇతర శాఖల దరఖాస్తులు 21 మొత్తం107 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాల ముఖ్యమైనదని ఆదికారులు అశ్రద్ధ వహించకుండ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డియఫ్ఓ సతీష్ కూమార్, జెడ్పిసిఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, సిపిఓ కిషన్, డిఎంహెచ్ఓ డా. కోటాచలం, డిటిడిఓ శంకర్, డీఈవో అశోక్, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-సూర్యాపేట

మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలో పేదల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రభుత్వ భూమీ పరిరక్షణ సమితి కన్వీనర్ మామిడి అంబేద్కర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. నాటి టిడిపి ప్రభుత్వము రైతుల కోసం భూమి కొనుగోలు పథకం ద్వారా కొనుగోలు చేసినా రెండు ఎకరాల తొమ్మిది గుంటల భూమిని వెంటనే పేదలకు పంచాలని కోరారు. అదేవిధంగా హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటికల కోసం కేటాయించిన తొమ్మిది ఎకరాల ముప్పది ఏడు కుంటలు భూమిలో ఇప్పటికే సుమారు 30 గుంటల భూమీ ఆక్రమించారని, ఇప్పటికైనా శ్మశాన వాటిక చుట్టూరా కంచే లేదా కందకం తవ్వాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట తాలూకాలో గత ప్రభుత్వము హయాంలో వందల ఎకరాల ప్రభుత్వా భూమీ కబ్జాకు గురైందని ఇప్పటికైన ప్రభుత్వం ప్రభుత్వ భూమిని గుర్తించాలన్నారు. ప్రభుత్వ భూమిపై ఎలాంటి ఆక్రమణలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు పెట్టాలని డిమాండు చేశారు. కొన్ని చోట్ల రెవెన్యూ అధికారుల చేతివాటంతో ఆక్రమణధారులకు అవకాశం దొరికినట్లు అయ్యిందని వారు విమర్శించారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలో ప్రభుత్వ భూమి ఎంత ఉందో బహిరంగ పర్చాలని కోరారు.

విద్యాలయాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

విద్యాలయాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయల వ్యయం నిర్మించిన కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాల చుట్టుపహరి గోడను తన సొంత నిధులతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పదో తరగతిలో 10కి 10 శాతం సాధించిన వారికి తన వంతు సాయం అందిస్తానని అన్నారు. గత ప్రభుత్వం ఆరువేల ఏడు వందల పాఠశాలలు మూసివేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లుయాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల వెంకన్న, మద్దిరాల ఎంపిటిసి మార్త అనిత కృష్ణమూర్తి, వల్లపు రమేష్ యాదవ్, పాల బిందెల శ్రీనివాస్, పచ్చిపాల వెంకన్న యాదవ్, పులిగిల్ల లింగన్న యాదవ్, చామకూరి శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, తాసిల్దార్‌అమీన్ సింగ్, స్పెషల్ ఆఫీసర్ తేజస్విని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

ఇబ్రహీంపురం పాలసంఘం చైర్మెన్‌గా నాగాయపల్లి నర్సయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలోని మదర్‌డెయిరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నిక సోమవారం నిర్వహించారు.పాలసంఘం డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో నాగాయపల్లి నర్సయ్యను చైర్మెన్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చైర్మెన్ నాగయపల్లి నర్సయ్య మాట్లాడుతూ డైరెక్టర్లు, పాల ఉత్పత్తిదారుల సహకారంతో పాలసంఘం అభివృద్ధి కోసం కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మెండు నర్సిరెడ్డి, గుజ్జుక కొమురయ్య, బొడ్డేలి ఆంజనేయులు, నాగారం కిష్టయ్య, బొడ్డేలి కనకయ్య,ఎర్ర రాజు,నాగారం నర్సింహులు, నర్సిరెడ్డి,బొడ్డేలి అంజయ్య, నాగాయపల్లి శివరాములు, జంగ సోమిరెడ్డి,కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



లింగారెడ్డిగూడెంలో శ్మశానవాటిక ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణపరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో శ్మశానవాటికను ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ డిమాండ్‌చేశారు. సోమవారం ఆ పార్టీ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిర్వహించిన పోరుబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకు లతో కలిసి స్మశానవాటిక స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగారెడ్డిగూడెం గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు రాక, స్మశానవాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి ఉష్కాగుల శ్రీనివాస్, నాయకులు తొర్పునూరి నర్సింహాగౌడ్, ముప్పిడి కృష్ణయ్య తొర్పునూరి సైదులు, బాలకృష్ణ, లింగస్వామి, సుర్కంటి నర్సిరెడ్డి, ఊదరి నర్సింహా, కందాల రాఘవరెడ్డి, శివకృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు తీర్చడానికే సీపీఐ(ఎం) పోరుబాట

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా జులై 1 నుండి 30 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పల్లె పల్లెనా, మున్సిపల్ వార్డులలో సీపీఐ(ఎం) పోరుబాట పేరుతో గ్రామ సమస్యలు, పట్టణ సమస్యలు అధ్యయనం చేసుకుంటూ ప్రజలతో మమేకమవుతూ ఈరోజు నుండి ప్రారంభమైన సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో గ్రామీణ స్థాయిలో పట్టణ స్థాయిలో అనేక సమస్యలు బయటకు వస్తున్నాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో పోరుబాట కరపత్రం విడుదలచేసి మాట్లాడారు.పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందక ,గ్రామపంచాయతీ నిధులు సక్రమంగా విడుదల చేయక, గ్రామ సర్పంచులు అప్పులు చేసి గ్రామాన్ని ఎంతో కొంత అభివృద్ధిలో నడిపించాలని ప్రయత్నం చేశారన్నారు.కానీ ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడం మూలంగా అభివృద్ధికి ఆమడ దూరంలో



ఉన్నాయన్నారు.. ప్రస్తుతం అధికారులకు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మాసాలు పాలన గడుస్తున్న గ్రామపంచాయతీలను స్పెషల్ అధికారులకు కేటాయించి అభివృద్ధిని కుంటుపడేసే విధంగా పాలనవ్యవస్థను తీసుకొచ్చారన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కేంద్రంలో పరిపాలనలో ఉన్న బీజేపీ గ్రామపంచాయతీలకు ఏ ఒక్క పథకం ద్వారా కూడా నిధులివ్వకుండా గ్రామ పంచాయతీల పట్ల నిరంకుశంగా ఉన్నారన్నారు.ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన వార్డుల వారిగా పట్టణ కేంద్రాలలో పర్యటించి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద అధ్యయనం చేస్తూ, వార్డులను సర్వే చేస్తూ గ్రామ సమస్యలపై అధికారుల నిలదీసే కార్యక్రమం చేస్తుందని ప్రజలు సీపీఐ(ఎం) పోరుబాటను ఆదరించాలని కోరారు.సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు గ్రామీణ స్థాయిలో పార్టీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు లావుడ్య రాజు, చింతల శివ, వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, రాంబాబు ఉన్నారు.

ప్రొద్దుటూరు- లింగరాజుపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

ప్రొద్దుటూరు- లింగరాజుపల్లి గ్రామాల మధ్య ప్రజలకు రైతాంగానికి ఇబ్బందులకు గురి చేస్తున్న మట్టి రోడ్డును వెంటనే బీటీరోడ్డుగా మార్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు చేపట్టిన పల్లె పల్లెకు సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా పొద్దుటూరు గ్రామంలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గ్రామంలోని రైతాంగం తమ పొలాల వద్దకు వెళ్లే పొద్దుటూరు-లింగరాజు పల్లి గ్రామాల మధ్యన 3 కిలోమీటర్ల మేర ఉన్న మట్టి రోడ్డు గుంతలమయమై తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తుందన్నారు.నిత్యం ఈ రోడ్డువెంట వందలాది మంది ప్రజలు,రైతులు ప్రయాణం చేస్తుంటారని



వెంటనే మట్టిరోడును బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రొద్దుటూరు నుండి వర్కట్ పల్లికి వెళ్లే మూసి వంతెనపై గల తాత్కాలిక బ్రిడ్జిపై నూతన బిడ్జి నిర్మాణం చేసి ప్రొద్దుటూరు నుండి వర్కట్ పల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేకమంది పేదలకు నేటికీ రేషన్ కార్డులు లేవని గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక పోవడంతో తమ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డులు లేని కుటుంబాల అందరికీ నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు నుండి భీమలింగం వరకు భీమలింగం కాల్వ కట్టపై గల మట్టి రోడ్డు అధ్వానంగా మారిందని పొద్దుటూరు నుండి భీమలింగం వరకు రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరారు. ప్రొద్దుటూరు గ్రామంలో గల ఏనె గుట్టను ప్రభుత్వం తొలగించి రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, పార్టీ శాఖ కార్యదర్శి పలుసం లింగం, శాఖ సహాయ కార్యదర్శి పెద్ద బోయిన నరసింహ, నాయకులు గడ్డం సుదర్శన్,బత్తుల పురుషోత్తం,నర్సింహ,ముత్యాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్లకార్డులతో ఎంపీ చామల నిరసన

నవతెలంగాణ-భువనగిరి

దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని బీజేపీయేతర ప్రభుత్వాలపై బీజేపీ వైఖరికి నిరసనగా ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో సోమవారం ప్లకార్డుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహచర ఎంపీలతో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈడీ, సీబీఐలను స్వంత సంస్థలుగా వాడుకోవడాన్ని నిలిపి వేయాలని, బీజేపీయేతర ప్రభుత్వ మంత్రులను అరెస్టు చేయడం దుర్మార్గం అని రాసిన ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.



ఎంపీపీకి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్ పదవి విరమణ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీ కృష్ణయాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్‌యాదవ్ ,మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శరత్‌యాదవ్, రాసాల భాగ్యరాజ్‌యాదవ్, ఉదయ్, వంశీయాదవ్, యాదవ నాయకులు పాల్గొన్నారు.

10న కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 10న నిర్వహించే కార్మికుల డిమాండ్స్ డే లో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయిలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు కోరారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తానని చెప్పిందని, సహజ వనరులైన బొగ్గు బావులను ప్రైవేటీకరణకు పూనుకున్నదనానరు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా, మండల, పారిశ్రామిక కేంద్రాలలో కార్మికుల నిరసనలు, ధర్నాలు చేసి డిమాండ్స్ డే ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జల్లెల పెంటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోలురి నాగరాజు, సి.హెచ్ నాగేశ్వర రావు, నూకల సైదులు, గొరిగె ఆదిమల్లయ్య, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, చెన్నయ్య, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-మోత్కూర్

సింగల్ విండో చైర్మెన్‌గా ఎన్నికైన పేలపూడి వెంకటేశ్వర్లును సోమవారం మోత్కూరు రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగేష్, సోమ నర్సయ్య, బుస్స శ్రీనివాస్, సోమ వెంకటేశ్వర్లు, తిప్పరిశెట్టి రాజవీరయ్య ,సకినాల వెంకటయ్య, బయ్యని నరసింహ, మాజి సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 82 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖ 51, వ్యవసాయ శాఖ 3, ల్యాండ్ రికార్డ్ శాఖ 3, మునిసిపాలిటీ 7, గ్రామీణ అభివృద్ధి శాఖ 5, పంచాయతీ శాఖ 3, విద్యాశాఖ 3, జిల్లా పరిషత్ 2, సివిల్ సప్లై, పోలీసు, ఇరిగేషన్, విద్యుత్, ఉపాధికల్పన శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి. బెన్షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్‌ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విద్యా ,వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 14,15వ తేదీలలో ఎస్ఎఫ్ఐ విద్యా వైజ్ఞానిక శిక్షణా జయప్రదం జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,రాజు అన్నారు. సోమవారం జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో కరపత్రం విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ,సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్‌నాయక్, నాయకులు విష్ణు, అభిషేక్,తరుణ్, ప్రణయ్, అనూష పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని హన్మపురం, బస్వపురం, ముత్తిరెడ్డిగూడెం, అనాజీపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి మండలం హన్మపురం మదిర కుర్మగుడెం గ్రామంలో బీసీ కమిటీ హాల్ , ప్రహరీ ప్రారంభోత్సవం, బస్వపురం గ్రామంలో ఫంక్షన్‌హాల్, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది , డైనింగ్ హాల్ , ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కిచెన్ హాల్ , అనాజిపురం గ్రామంలో సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ సూబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీటీసీలు పాశం శివానంద్, రాంపల్లి కృష్ణ గౌడ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు, సీపీఐ(ఎం) నాయకురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల్ల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



రామన్నపేట పాలసంఘం అధ్యక్షులుగా గొరిగే శేఖర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ పాల సంఘం చైర్మెన్‌గా గొరిగె శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాకప్పి శేఖర్ ను అభినందించారు. పాడి రైతులకు అందుబాటులో ఉంటూ పని చేయాలని సూచించారు. పాల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రామన్నపేట ఎంపీపీ పూసబాలమణి బాల నరసింహ, జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమిరుద్దీన్, ఎంపీటీసీలు మహమ్మద్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాజర్, మోటే రమేష్, మొహమ్మద్ అక్రం, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, గురుకు శివ, ఎండి మహబూబ్ అలీ, కేశవ దాస్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



వైద్యుల సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సేవలు ప్రశంసనీయమని, ఆలేరు మాజీ శాసనసభ్యులు,జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ అన్నారు.



ఆలేరు మండల కేంద్రంలో సోమవారం వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఆస్పత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, రేడియోగ్రాఫర్ అనెస్టియా డాక్టర్ ప్రసాద్ రావు,దంత వైద్యాలు లక్ష్మి, ఆయుష్ డాక్టర్ రామ కోటేశ్వరరావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ సిస్టర్ సుభాషిని సంపత్, డి ఈ ఓ మురళి,ఎం ఎన్ వో ప్రసాద్, సిస్టర్లు సమీనా, షాహిన్, సోఫియా, ఏఎన్ఎం నీరజ, కవిత, ల్యాబ్ టెక్నీషియన్ పవన్, ఎం ఎన్ ఓ దినకర్, సెక్యూరిటీ నర్సింగరావు, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం ఆలేరు పట్టణంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో ప్రముఖ వైద్యులైన డాక్టర్ కె ప్రభాకర్, డాక్టర్ సౌజన్యలను శాలువాతో ఘనంగా సన్మానించారు.సంవత్సరాలుగా పట్టణంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి పలుపుల మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మూడవ అశోక్ నాయక్ ,జిల్లా సహాయ కార్యదర్శి మొరిగాడి సిద్ధులు, పట్టణ అధ్యక్షులు మొరిగాడి ఉపేందర్, సుధగాని విద్యాసాగర్ పాల్గొన్నారు.

రామన్నపేటలో మురుగుకాల్వలు నిర్మించాలి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో మురుగు కాల్వలు, అండర్ డ్రయినేజీల నిర్మాణాల్లో అధికారుల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య విమర్శించారు. సోమవారం స్థానిక సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో పోరుయాత్ర సందర్భంగా పార్టీ మండల నాయకత్వంతో కలిసి స్థానిక విజయ హాస్పిటల్, భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారి కెనరా బ్యాంకు వద్ద నిలిచిన మురికి నీటిని పరిశీలించారు. అనంరతం రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రయినేజీల నిర్మాణం లేక పోవడంతో మురికి కూపాలుగా మారి దుర్గందం వెదజల్లుతూ దోమలతో ప్రజలు రోగాలబారిన పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరి స్తున్నారన్నారు. డ్రయినేజీ లేక విజయ హాస్పిటల్ నుండి మురుగు నీరు పోలీస్ స్టేషన్ ముందు వరకు నిత్యం పారుతూ ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్నాయన్నారు. కెనరా బ్యాంకు వద్ద రోడ్డును పల్లంగా నిర్మించడంతో వర్షపు నీరు నిలిచి చెరువులా మారి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఆయన అన్నారు. ముందు చూపు లేకపోవడంతో నీరు నిల్వ ఉండటం మూలంగా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఎర్పడిందన్నారు. వెంటనే ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్మంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, నాయకులు కందుల హనుమంతు, గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, పుట్టల ఉదయ్, అంకం మురళి, ఆవనగంటి శేఖర్, గట్టునరేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి పల్లెలో... ప్రతి వీధిలో సీసీరోడ్డు వేస్తాం

నవతెలంగాణ-రామన్నపేట

నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో, ప్రతి వీధిలో సీసీరోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని రామన్నపేట, నీర్నేముల, శోభనాద్రిపురం, బోగారం, ఇంద్రపాలనగరం, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం, కొమ్మాయి గూడెం, జనంపల్లి గ్రామాలలో రూ.70 లక్షల విలువైన సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని ఆపిలుపునిచ్చారు. రామన్నపేట, నీర్నేముల, సిరిపురం, ఎల్లంకి గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మాట్లాడారు. పలువురు మహిళలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తేగా త్వరలోనే పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీఓభూక్యానాయక్, మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు ఎండి రేహాన్, గోగు పద్మ సత్తయ్య, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బడుగు రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పున్న రమేష్, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, తాటిపాముల శేఖర్ గౌడ్, మహమ్మద్ జమీరుద్దీన్,గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, పారేపల్లి మల్లారెడ్డి, గుర్జాల రామిరెడ్డి, గోపగోని కృష్ణగౌడ్, పోలు వెంకటరెడ్డి, ముత్యాల సుజాత, రామిణి రమేష్, మోటే రమేష్, బండ దామోదర్‌రెడ్డి, పెద్దలు, మారయ్య పాల్గొన్నారు.



ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలో సోమవారం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత ప్రియాంక, డాక్టర్ కాటంరాజు, డాక్టర్ అవ్వారి శ్రీనివాస్‌ప్రసాద్, డాక్టర్ ఫణీంద్రరాజ్, డాక్టర్ దివ్య, డాక్టర్ దేప అనిల్, డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ ఉమామహేశ్వరిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మెన్ రాజు మాట్లాడుతూ దేవుడి తర్వాత అంతటి దైవ సమానులు, మహానుభావులు డాక్టర్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, ప్రోగ్రామ్ చైర్మెన్ గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, దాచేపల్లి ప్రకాశ్, తిరందాసు జగన్నాథం, ఎమ్‌డి అత్తార్ పాషా, సిలివేరు మంగయ్య, ఉప్పు అంజనేయులు, పోలోజు రాజు, కటకం ప్రశాంత్, వనం రాజు, ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.





ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని ఆస్వాదించాలి

- ప్రకృతి వైద్యులు రామచంద్రారావు

నవతెలంగాణ-చౌటుప్పల్

మానవులు ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని ఆస్వాదించాలని ప్రకృతి వైద్యులు రామచంద్రారావు తెలిపారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం రెడ్డి గార్డెన్స్‌లో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వైద్య దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ట్రినిటీ 100 మంది విద్యార్థులు మేము సైతం వైద్యులుగా సమాజానికి సేవలు అందిస్తామని వైద్యుల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం డాక్టర్ రామచంద్రారావు, డాక్టర్ పద్మ మాట్లాడారు. మానవ సంబంధాలు, విలువలు, అమ్మానాన్నా పిలుపుల మాధుర్యాన్ని, వాటిలోని ప్రేమను విద్యార్థులకు వివరించారు. అనంతరం వారికి మెమొంటోలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి, డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, కౌన్సిలర్ కాసర్ల మంజుల, రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాఠ్య పుస్తకాలు అక్రమంగా అమ్ముతున్న ట్రినిటీ స్కూల్‌ను సీజ్‌చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్

అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ట్రినిటీ స్కూల్‌ను సీజ్ చేయాలని, ప్రయివేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ డిమాండ్‌చేశారు. పట్టణకేంద్రంలో అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ట్రినిటీ స్కూల్‌ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కూల్ స్టేషనరీ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టుచేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అక్రమంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అమ్ముతున్న ట్రినిటీ స్కూల్‌ను సీజ్ చేయాలని డిమాండ్‌చేశారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతున్నా ఎంఈఓ కనీసం స్పందించడం లేదని, తక్షణమే ఎంఈఓను సస్పెండ్ చేయాలన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో యధేచ్ఛగా పుస్తకాల వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై డీఈఓ, ఆర్డీఓ, ఎంఈఓలకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదన్నారు. పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతున్న ప్రయివేట్ స్కూళ్లపై ప్రభుత్వ విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం ఏర్పాటుచేసి, ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షులు దాసరి ప్రకాశ్, మండల సహాయకార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు దోనూరి శ్రావణ్, సందీప్, అజయ్, శివ, రాజు పాల్గొన్నారు.



ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

- డాక్టర్ రాధాకృష్ణమూర్తిని సన్మానించిన కౌన్సిలర్ స్వామి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ రాధాకృష్ణ మూర్తి హాస్పిటల్‌లో డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి, 8 వ వార్డ్ కౌన్సిలర్ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన డాక్టర్ రాధాకృష్ణ మూర్తి అని అన్నారు. వారికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు, పేరు పేరునా మరోసారి అభినందిస్తున్నానని, రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా, రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలో డాక్టర్లు, ఈఎస్ఐ హాస్పటల్ సూపర్డెంట్ ప్రశాంత్ కుమార్, కర్ణాకర్, రిత్విక్ ,మధు ,రాజు కుమార్ ,సాయి, మహేష్, నర్సులు, స్వప్న ,అశ్విని,అనుష ,శ్రీలత,పల్లవి, భార్గవి, భవాని, ఆయమ్మలు సిబ్బంది పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ ఆఫీసు హాలులో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై, మాట్లాడారు.గత ప్రభుత్వంలో ఎంపీటీసీలు పూర్తిగా నిరుత్సాహంలో మునిగిపోయారన్నారు.రాబోయే ఎంపీటీసీలకు ఇబ్బంది కలగదని నేను హామీ ఇస్తున్నానని తెలిపారు.నిధుల విడుదల నిర్లక్ష్యంపై చైర్మెన్ వివరణ ఇస్తూ మండల పరిషత్ జిల్లా పరిషత్‌లకు రావాల్సిన విధులు నేరుగా గ్రామపంచాయతీ ఖాతాల్లోకి వెళ్లడం ద్వారా ఎంపీటీసీల ద్వారా నిధులు అభివృద్ధి పనులకు వెళ్లలేదన్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీలను, ఎమ్మెల్యేను , జెడ్పీ చైర్మెన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, పాశం శివానంద్, రాసాల మల్లేష్ యాదవ్, కంచి లలిత మల్లయ్య, ఉడుత శారద ఆంజనేయులు, రాంపల్లి కృష్ణ గౌడ్, సామల వెంకటేశం, బొక్క కొండల్ రెడ్డి, గూగులోతు సుజాత గోవర్ధన్, మట్ట పారిజాత శంకర్ బాబు, గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ అంజిరెడ్డి, పంచాయతీరాజ్ ఏ ఈ ప్రసాద్ పాల్గొన్నారు.



నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) నూతనంగా తీసుకువచ్చిన మూడు నూతన చట్టాలపై పోలీస్ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ సూచించారు. సోమవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో నూతన చట్టాలలో పొందుపరిచిన ప్రధాన అంశాలను వివరించారు. ఈ చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ కొన్ని మార్పులు చేర్పులతో నూతన పేర్లతో మూడు చట్టాలు అమల్లోకి వచ్చాయని వివరించారు. నూతన చట్టాలపై పోలీస్ సిబ్బంది సమగ్ర అవగాహన పొంది ఉండాలని అలాగే ప్రజా వేదికల ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

450 మందికి ఉచిత అల్పాహార వితరణ



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో సోమవారం లయన్స్‌క్లబ్ నల్లగొండ చాలెంజర్స్ ఆధ్వర్యంలో 450 మంది పేషెంట్లకు ఎంజేఎఫ్ లయన్ మందడిశంకర్‌రెడ్డి సతీమణి లక్ష్మీ పుట్టినరోజును పురస్కరించుకుని, లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ పూర్వ సభ్యులు సుధాకర్ యెలిశాల పుట్టినరోజును పురస్కరించుకుని ఉచితంగా అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చాలెంజర్స్ చాప్టర్ ప్రెసిడెంట్ వనం శ్రీకిషన్, ప్రెసిడెంట్ తరుణోజు భీష్మా చార్య న్యూఎలెక్టెడ్ ట్రెజరర్ కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ కోడె సతీష్‌కుమార్, మాదగోని స్వామిగౌడ్, సూదిని వెంక టరెడ్డి పాల్గొన్నారు.

పల్లె, పట్టణ సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

- గ్రామాలలో పర్యటన, సమస్యలను గుర్తించడం
- ప్రజా ఆందోళనలో ప్రజలను భాగస్వామ్యం,పరిష్కారం కోసం ఆందోళన
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

గ్రామాలలో పట్టణాలలో నెలకొన్న సమస్యలను గుర్తించడం, పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. జూలై 1 నుండి 15వ తేదీ వరకు జిల్లాలోని 429 గ్రామపంచాయతీలు, 6 మున్సిపాలిటీలలో సీపీఐ(ఎం) శ్రేణులు పోరు బాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి..సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాటను విజయవంతం చేయాలని ప్రజలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తో ఆరు నెలల పాటు జిల్లాలో పాలన వ్యవస్థ, అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందన్నారు. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో సమస్యలన్ని పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుండి 2023 వరకు సుమారు లక్ష 12 వేల మంది రైతులు వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు చెబుతున్నాయన్నారు. రోజువారి కూలీలు 3,12,214 మంది ఈ మధ్యకాలంలో ఆత్మహత్య చేసుకున్నారు.

ప్రజలకు అందని కేంద్ర ప్రభుత్వ పథకాలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర పథకాలు గ్రామీణ ప్రజలకు అందడం లేదు. ప్రధానమంత్రి యోజన పథకం కింద జిల్లాలో ఒక్క ఇల్లు రాలేదు. గ్రామీణ సడక్ యోజన 429 గ్రామపంచాయతీలలో పదుల సంఖ్యలో రోడ్లు మాత్రమే వేశారు. ఉజ్వల పథకం కింద మంజూరైన అరకొర గ్యాసు సిలిండర్లు బీజేపీ కార్యకర్తల కుటుంబాలకు వచ్చాయే తప్ప, అర్హులందరికీ అందలేదు. పదేండ్ల బీజేపీ పాలనలో గ్రామీణ, పట్టణాభివృద్ధి పనులు గొప్పగా చెప్పుకునే విధంగా లేవు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో గత బడ్జెట్‌లో కంటే 33శాతం ఈ బడ్జెట్‌లో తగ్గించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పట్టణాలు కూడా గ్రామీణ స్వభావంతో ఉన్నాయి. కేరళ రాష్ట్రం తరహాలో పట్టణ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టాలి.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రధాన పీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వం గత నూతన ప్రభుత్వాలు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదు. దీంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. నిరుపేదలైన ఇళ్లు లేని వారిని ప్రభుత్వం గుర్తించిన ఇండ్ల స్థలాలు, ఇండ్లు ప్రజలకు ఇవ్వలేదు నేడు కుటుంబాలు సమాజంలో పెరిగాయి. ప్రభుత్వంతో ముడిపడిన సంక్షేమ పథకాలు సామాన్యులకు అందిన పరిస్థితులు లేవు. పింఛన్లు అర్హులందరికీ అందడం లేదు. గ్రామాలలో అంతర్గత రోడ్లు, లింకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మురుగుకాలువల పరిస్థితి దారుణంగా ఉంది. చిన్నపాటి వర్షానికి నీరు పోవడానికి డ్రయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్డు మీదకు చేరి దుర్గంధం వెదజల్లుతున్నాయి. కృష్ణా జలాలను మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆ మంచినీటిలో స్థానిక బోరు నీరు కలపడంతో ప్రజలు ఆ నీటిని తాగడం లేదు. ప్యూరిఫైడ్ వాటర్ కొనుగోలు చేస్తున్నారు. నాణ్యతలేని నీటి వ్యాపారం జోరుగా కొనసాగుతూ ప్రజల ఆరోగ్యం పాడవుతుంది.

ముందుకు కదలని సాగునీటి సమస్య.

జిల్లాలో మూసివేతర ప్రాంతాలు కరువు పీడిత ప్రాంతాలుగా ఉన్నాయి. సాగు నీరు లేక పంటలు వేయడానికి అనుకూలంగా లేకపోవడంతో బీడు భూములుగా మారాయి. మూసీ నీటిని శుద్ధి చేయకపోవడంతో ప్రజలు, జీవాలు అనారోగ్య పాలవుతున్నాయి. పండే పంటలు విషతుల్యం అవుతున్నాయి. చెరువులు, కుంటలు భూములు కబ్జాకు గురవుతున్నాయి. మిషన్ కాకతీయ పథకం ద్వారా హద్దులు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిన కబ్జాదారుల ఒత్తిడితో ఆ సమస్యను పరిష్కరించలేదు నేటికీ 30 శాతం భూమి కబ్జా కోర్ల చేతిలోనే ఉంది.

అటికెక్కిన విద్య, వైద్యం

జిల్లాలో ముఖ్యంగా గ్రామీణ విద్య పరిపుష్టిగా లేదు. ప్రాథమిక దశలో విద్యార్థులకు నాణ్యతతో వారికి అర్థమయ్యే భాషలో తెలియ చెప్పడానికి విజువల్స్ విద్య అందడం లేదు. ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. సరైన విద్య అందకపోవడంతో పేద మధ్యతరగతి ప్రజలు కూడా తమ పిల్లల్ని చదివించాలని ఉద్దేశంతో అప్పులు చేసి ప్రయివేట్‌విద్యనందిస్తున్నారు. జిల్లాలోని పలు సబ్‌సెంటర్‌లలో డాక్టరు లేరు. ఉన్నచోట సరైన సమయపాలన పాటించడం లేదు. నర్సులే వైద్యం చేస్తున్నారు. పీహెచ్‌సీలు, బస్తీదవాఖాన, కమ్యూనిటీ హాస్పిటళ్లలో సరైన వైద్యం అందడం లేదు. భువనగిరి ఏరియాస్పత్రి, చౌటుప్పల్, రామన్నపేటలో డాక్టర్ల కొరత సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది.

స్మశాన వాటికల సమస్య

జిల్లాలోని పలు గ్రామాలలో స్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. ఖననం చేయడానికి సరిపడా స్థలాలు లేక అంతిమ సంస్కారం గౌరవప్రదంగా సాగడం లేదు. చెరువు కట్టలపై, ప్రయివేట్ భూములలో ఖననం చేస్తున్నారు.

ఈనెల 1 నుండి 15 వరకు పోరుబాట.

జిల్లాలోని సీపీఐ(ఎం) శ్రేణులు జూలై 1 నుండి 15 వరకు పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పర్యటించడం ప్రజలను ముఖాముఖిగా కలవడం, ఆ ప్రాంతాల్లో సమస్యలను గుర్తించడం జరుగుతుంది. ఆ సమస్యలపై ప్రజలతో చర్చించడం జరుగుతుంది. ప్రజా ఆందోళనలు చేపట్టడం అందులో ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుంది. 15 నుండి 30వ తేదీ వరకు సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీలో ముందు నిరసనలు, ధర్నాలు, చేయడం, అనంతరం తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలను ముట్టడిస్తాం. సీపీఐ(ఎం) శ్రేణులు నిర్వహించనున్న పోరుబాటలో ప్రజలు భాగస్వాములు కావాలని,వాటి సాధన కోసం కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.

ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి

- సమస్యల సత్వర పరిష్కారానికి కృషి
- గ్రామాల్లో తాగు నీటి సమస్యలు ఉత్పన్నం కావద్దు
- మండల పరిషత్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రానున్న నాలుగున్నరేండ్లలో నల్గొండను అన్ని రకాలుగా అభి వృద్ధి చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నల్గొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా వివిధ అంశాలపై జరిగిన సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముందుగా తాగునీటి సరఫరాపై సమీక్ష సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఏ గ్రామంలో తాగునీటికి సమస్య ఉండకూడదని, ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, ఇది వరకే నల్గొండ నియోజక వర్గంలోని గ్రామాలలో తాగు నీటి సమస్యను తీర్చేందుకు తన ఎస్డీఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ముందే తన దృష్టికి తీసుకురావాలని, తాగునీటిపై పది రోజుల కు ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని, అన్ని గ్రామాలలో అదనపు తాగునీ టి ట్యాంకుల నిర్మాణం, ఓహెచ్ ఎస్ఆర్‌లు, పైప్‌లైన్లు అదనంగా ఎక్కడైనా అవసరమైతే మిషన్ భగీరథ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతిపాదన సమర్పించాలని చెప్పారు. మూడు, నాలుగు నెలల్లో బ్రాహ్మణవెల్లెంలప్రాజెక్టుకు సాగునీరు తీసుకొస్తామని, అలాగే ఎస్ఎల్బిసి సొరంగం పనుల పూర్తికి రాష్ట్ర ముఖ్య మంత్రితో మాట్లాడి 2000 కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నారు. ఇటీవల తాను అమెరికా వెళ్లి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణానికై రెండవ మిషన్ సైతం తెప్పించడం జరిగిందని, ఎస్ఎల్బీసీ నిర్మాణం పూర్తి, ఏఎంఆర్పీ కాలువల లైనింగ్, బ్రాహ్మణవెల్లెంల పూర్తి చేయడమే ధ్యేయమన్నారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ఎస్ఈ గంధం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా బ్రాహ్మణవెల్లెంల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీటిని ఇవ్వాలని నిర్ణయించామని, ఇందులో భాగంగా ముందుగా 50,000 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. భూసేకరణకు సంబంధించి రైతులు సహకరిస్తే డిసెంబర్ లోపు సాగునీటిని అందిస్తామని తెలిపారు. విద్యుత్ సమీక్ష సందర్భంగా నల్గొండ నియోజక వర్గంతో పాటు, జిల్లా వ్యాప్తంగా అవసరమై న కొత్త సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల షిఫ్టింగ్ వంటి వాటికి ప్రతిపా దన సమర్పించాలని, వారం, పది రోజుల్లో మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. బడ్జెట్ కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. విద్యుత్ మెటీరియల్‌తో పాటు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు, లైన్ సిఫ్టింగ్‌కు ప్రతిపాదన సమర్పించాల్సిందిగా విద్యుత్తు ఎస్ఈ చంద్రమోహన్‌ను ఆదేశించారు. ఏ గ్రామంలో రైతులు ట్రాన్స్ఫార్మర్లకు ఒ ఇబ్బంది పడకూడదని చెప్పారు. అంగన్వాడీ భవనాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా నియోజకవర్గ పరిధిలో 55 నూతన అంగన్వాడీ భవనాలు కావాలని ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల తెలుపగా అద్దె భవనాల్లో ఉన్న వాటన్నింటికీ, ప్రతి అంగన్వాడికి ప్రభుత్వ భవనాలు ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. 3 మండలాల్లో మూడు, నాలుగు నెలల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు..పంచాయతీరాజ్ పై సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న అయిదారునెలల్లో అన్ని గ్రామాలు, చిన్నచిన్న గల్లీలలో సైతం సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను చేపట్టేలా గ్రామాల వారిగా అంచనాలను తయారు చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయ్యను ఆదేశించారు. ఎక్కడ గ్రామాలలో ఓపెన్ డ్రైన్స్ ఉండకూడదన్నారు..పశు సంవర్ధక శాఖపై జరిగిన సమీక్ష లో భాగంగా నల్గొండ నియోజకవర్గంలో ఉన్న అన్ని పశు సంవర్ధక ఆస్పత్రిలో టాయిలెట్స్ కావాలని కోరగా తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్యశాఖ సమీక్షలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్న చోట కంప చెట్లను తొలగించి నీరు నిల్వ ఉండకుండా మొరం కొట్టించాలనిమంత్రి అన్నారు. పి హెచ్ సి డాక్టర్ తో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులు వస్తున్నాయా రోగులు కూర్చునేందుకు సౌకర్యాలు ఉన్నాయా అని అడిగారు. ఆర్ అండ్ బి సమీక్ష సందర్భంగా నూతనంగా నిర్మాణం చేపట్టే రోడ్లు ఎక్కడ టర్నింగ్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నూతన బస్సులను పంపనుందని, ఇందులో భాగంగా జిల్లాకు 20 ఏసి బస్సులను కోరడం జరిగిందని, అంతేకాక ఆర్డినరీ బస్సులు అడిగామని, హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ బస్సుల సంఖ్య పెంచాలని, తిరుపతికి ఏసీ బస్సులు నడపాలని, యాదగిరిగుట్టకు అలాగే ఇతర డిమాండ్ ఉన్న ప్రాంతాలకు గ్రామాలకు సైతం ఆర్డినరీ బస్సులు నడపాలని, నూతనంగా ఆర్ఎం గా విధులలో చేరిన రాజశేఖర్‌ను ఆదేశించారు. తెలంగాణలో ఆర్ అండ్‌బీ రహదారుల అభివృద్ధిలో భాగంగా హైదరాబాద్- విజయవా డ జాతీయ రహదారిపై టోల్గేట్లు సంబంధించిన టోల్ ఫీజు వసూలు చేసే జీఎంఆర్ కాంట్రాక్టు రద్దు చేయడం జరిగిందని, మల్కాపూర్ వరకు 6 లైన్ల రహదారిని పూర్తి చేసామని రాష్ట్రాన్ని, ప్రత్యేకించి నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో ఏఎమ్మార్పీ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, సీఈ నాగేశ్వరరావు, ఎంపీపీ, వైస్‌ఎంపీపీ పరమేశ్, జెడ్పీటీసీ లక్ష్మయ్య ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ చంద్రమోహన్, పంచాయతీ రాజ్ ఎస్ఈ తిరుపతయ్య, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్, ఎంపీడీవో ఎస్.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ చేసే వ్యవస్థ పోయి సమసమాజ స్థాపన జరగాలి

- ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలి
- ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండడెస్క్

తరతరాలుగా సమాజంలో అసమానతలు సృష్టిస్తూ మనిషిని మనిషే దోపిడీ చేసే వ్యవస్థ పోవాలని, సమ సమాజ స్థాపన జరగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నల్లగొండ పట్టణ:లోని ఎఫ్‌సీఐ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నేటికీ కూడు, గూడు, నీడ, లేని ప్రజలు ఉన్నారని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి భూమిలో వాటా పనికి తగ్గ వేతనం కోసం పోరాడుతామని తెలిపారు. నేడు కేంద్రంలోని బీజేపీ పాలకులు దోపిడీదారులకు పెట్టుబడిదారులకు ఈ దేశ సంపదను కారుచౌకగా కట్టబెట్టి మానవ శ్రమను దోపిడీ చేయుటకు అవకాశం కల్పిస్తుందన్నారు. కులం,మతం పేర మనుషుల మధ్య చీలికలు సృష్టిస్తూ యథేచ్ఛగా తమ స్వార్థ రాజకీయాలు నడుపుతుందని విమర్శించారు. ప్రజలు చైతన్యవంతమై పోరాడి ఈ విధానాలను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పరిష్కారానికి ఏకైక మార్గం మార్క్సిస్ట్ సిద్ధాంతమే మార్గమన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం వ్యవసాయ కార్మికులకు సరైన వేతనాలు అందించాలన్నారు. ప్రజలు పెద్దఎత్తున పోరాటంలోకి రావాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమాలు, ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉదయం పూట రాజకీయ శిక్షణలో మిరియం వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను బోధించారు. మధ్యాహ్నం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్య, నన్నూరి వెంకటరమణారెడ్డి, తుమ్మల పద్మ, కొండ అనురాధ, మండల కార్యదర్శి మన్నెం భిక్షం, కందుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపురం ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరికలెక్టరేట్: బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎస్ తిమ్మాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ బీఎస్ తిమ్మాపూర్ గ్రామ ఇళ్ల డబ్బులు త్వరగా ఇప్పించాలని, మిగిలిన పట్టా కబ్జా భూముల నష్టపరిహారం ఇప్పించాలని, హుస్నాబాద్ వద్ద కేటాయించిన పునరావాసంలో మా నిర్వాసితులు చాలా మంది ఇండ్ల నిర్మాణం చేపట్టారని, అందులో రోడ్లు, డ్రయినేజీ, మంచినీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా సెక్టార్ 1 కి రోడ్డు సమస్యను త్వరగా పూర్తి చేయాలనికోరారు. కొందరికి ఇంతవరకు ప్లాట్లు చూపించలేదని, అవికూడా త్వరగా ఇవ్వాలని కోరామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ బీఎస్ తిమ్మాపూర్ గ్రామ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు వివరించడం జరిగిందని, సాధ్యమైనంత త్వరలో మీ ఇళ్ల డబ్బులు ఇప్పిస్తానని అధికారులతో మాట్లాడి పునరావాసంలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

పనులు పారదర్శకంగా చేపట్టాలి

- మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో అభివృద్ధి పనులపై సమీక్ష
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవ ర్గాలలోని మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులలో ఎక్కడకూడా రాజీ పడకుండా నాణ్యతాపరంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సంబంధిత మున్సిపల్, కమిషనర్లు, ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 3న రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపనలు, చేపట్టనునందున అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కోదాడకు రూ.20 కోట్లు, హుజూర్ నగర్‌కి 10 కోట్లు అలాగే నేరేడుచర్లకు రూ.5 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ మీటింగ్ హాల్‌లో కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. కోదాడలో రూ.8 కోట్లతో మిని ట్యాంక్ బండ్ నిర్మాణం, అలాగే రూ.6 కోట్లతో కోదాడ టౌన్‌హాల్ నిర్మాణం, రూ.50 లక్షలతో ఖమ్మం ఎక్స్ రోడ్ జంక్షన్ అభివృద్ధి, రూ.1.1 కోట్లతో ముఖద్వారాలు, రూ.4.4 కోట్లతో చెర్వుకట్ట బజార్ నుండి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ ఔట్ పాల్ డ్రెయిన్ నిర్మాణాల పనులలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులను నాణ్యతాపరంగా చేపట్టాలని సూచించారు. అదేవిదంగా మంత్రి హుజూర్‌నగర్‌లో మినీ స్టేడియం స్థలపరిశీలన, హుజూర్ నగర్ మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి పనులపై సమీక్ష, నేరేడుచర్ల మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి పనులపై తదుపరి సమీక్ష నిర్వహిస్తారని, కావున ఆదికారులు పూర్తి నివేదికలతో సిద్దంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ, హుజూర్ నగర్, నెరేడుచర్ల మున్సిపల్ కమిషనర్లు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఈ.ఈ జి.కె.వి. ప్రసాద్, ఈఈ పబ్లిక్ హెల్త్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాలపల్లిలో పోరుబాట

- గ్రామంలో రోడ్ల మరమ్మతులు చేపట్టి డ్రయినేజీ,విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ముస్త్యలపల్లి గ్రామంలో పదేండ్ల కింద వేసిన సీసీ రోడ్లు ధ్వంసమై ఎత్తు వంపులు ఉండడం వల్ల మురికి నీరు వర్షపు నీరు రోడ్లమీద పారి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని,వెంటనే సీసీరోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, ఇళ్లపై నుండి వెళ్లిన విద్యుత్ లైను తీగలను వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మండలపరిధిలోని ముస్త్యలపల్లిలో గ్రామీణ ప్రజా సమస్యల అధ్యయనం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వార్డులను పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ సర్పంచులు లేకపోవడంతో గ్రామంలోని అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముస్తాలపల్లి గ్రామంలో సీసీరోడ్లు, డ్రయినేజీ సమస్యలు నెలకొన్నాయని,వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామంలోని ఎస్సీకాలనీలో రైతుల పొలాలకు విద్యుత్ తీగలను ఇండ్లపై నుండి తీసుకుపోవడం వల్ల అనేక ప్రమాదాల గురవుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ఇళ్లపై నుండి కరెంటు తీగలను తొలగించి ప్రత్య ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీలో రోడ్డు పక్కనే సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వల్ల తరచూ ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని, ఈ మధ్యకాలంలో ఒక రైతు పాడిగేదె విద్యుద్ఘాతంతో చనిపోయి రూ.లక్షకు పైగా నష్టపోయాడని, వారికి తక్షణమే నష్టపరిహారం ఇచ్చి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకా గ్రామంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు మరుగుదొడ్ల లాంటి సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని కోరారు. దోమలు పెద్ద ఎత్తున ప్రజలపై దాడి చేస్తూ వైరల్‌జ్వరాలకు కారణం అవుతున్నాయన్నారు. గ్రామపంచాయతీ నుండి దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శిని సమస్యల గురించి అడిగితే ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, మా జీతం నుండి ఖర్చు చేస్తున్నామని చెప్తున్నాడన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ప్రజలను సమీకరించి గ్రామపంచాయతీ కార్యాలయం దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో పర్యటనలు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనర్సయ్య, నాయకులు ప్రజలు పసునాది దేవయ్య, పసునాది రాజు, పసునాది చంద్రయ్య, గంటపాక రమేష్, పసునాది భాస్కర్, కళ్లెం సాల్‌మోహన్, సిర్పంగికుమార్, గంటపాక యాదగిరిలు పాల్గొన్నారు.

అటవీవ్యవసాయ పద్ధతులపై శిక్షణ

నవతెలంగాణ-మోటకొండూర్

మోటకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అటవీ వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉన్నత అధికారులతో పాటు మండల వ్యవసాయ అధికారులు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం షెడ్యూల్డ్ ఉప కులాల ప్రణాళిక ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ విభాగం రాజేంద్రనగర్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం, భువనగిరి, వ్యవసాయశాఖ మోటకొండూర్ భాగస్వామ్యంతో నిర్వహించారు. ప్రధాన వక్త రాజేంద్రనగర్ అటవీ వ్యవసాయ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టి. చైతన్య మాట్లాడుతూ అటవీ వృక్షలైన శ్రీగంధం, వెదురు మరియు మామిడి మొక్కల సాగులో మెళకువలను వివరించారు. శ్రీగంధం, వెదురు మొక్కల వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శ్రీగంధం, వెదురు, సరుగుడు మొక్కలను, పట్టాలను, సెకెచ్చర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఏరువాక కేంద్రం, భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ వరి,పత్తిలో అధిక దిగుబడికి పాటించాల్సిన మెళకువలను తెలిపారు. మండల వ్యవసాయ అధికారిణి సుజాత మాట్లాడుతూ పంటల వైవిధ్యకరణలో భాగంగా అటవీవృక్షాలను సాగుచేసి దీర్ఘ కాల ఆదాయాన్ని పొందాలన్నారు. ఎంపీటీసీ అంజిరెడ్డి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను పాటించి అధిక దిగుబడి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి.రమేష్, సురేష్, సంధ్య,అభ్యుదయ రైతులు బుగ్గ వెంకటేష్, వీర మల్లేష్, మైసయ్య , 70 మంది రైతులు పాల్గొన్నారు.

సీఎస్‌సీ కేంద్రాలకు మీసేవా కేంద్రాలు కేటాయించాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఆన్ లైన్ సేవలు అందిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్స్ విఎల్ఇ సొసైటీలకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే మీ సేవా కేంద్రాలను సూర్యాపేట జిల్లాలో తమ సెంటర్‌లకు కేటాయించాలని సిఎస్‌సి విఎల్ సొసైటీ ప్రెసిడెంట్ కస్తూరి నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సొసైటి సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కేంద్రాల ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనేక రకాల పౌర సేవలు ఆయుష్మాన్ భారత్, ఇ కెవైసి, ఆర్థిక సర్వే, ఈ శ్రమ్ కార్డులు వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మీ సేవా కేంద్రాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో డిజిటల్ సేవలు అందిస్తున్న తమకు మీసేవా కేంద్రాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి విల్ సొసైటీ ఉపాధ్యక్షులు ధరావత్ హరిప్రసాద్, సహాయ కార్యదర్శి తాడూరి లింగయ్య, రాంపాక అభినవ్, జలగం శివ గౌడ్, దైద సురేందర్, మాధవరావు, యాదగిరి పాల్గొన్నారు.

క్రిమినల్ చట్టాల అమలు వాయిదా వేయాలి

- ఐలూ జిల్లా కార్యదర్శి అనంతల శంకరయ్య



నవతెలంగాణ-నల్గొండడెస్క్

దేశంలో నేటి నుంచి అమలవు తున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాలు వెంటనే వాయిదా వేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య, నల్గొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిరి లింగయ్యగౌడ్‌లు డిమాండ్ చేశారు. కొత్త చట్టాలపై దేశవ్యాప్తంగా లాయర్స్ చేస్తున్న నిరసనలో భాగంగా నల్లగొండ జిల్లా కోర్టు ముందు నల్లగొండ న్యాయవాదులు సోమవారం ప్లకార్డులు ధరించి నిరసన ప్రదర్శన వ్యక్తం చేశారు. కొత్త చట్టాల వల్ల విచారణ జాప్యం జరుగుతుందని, మానవ ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందన్నారు. కొత్త క్రిమినల్ మేజర్ చట్టాల వల్ల న్యాయవ్యవస్థపై ప్రతికూల ప్రభావం కలుగుతుందని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ కొత్త చట్టాల వల్ల పోలీస్ అధికారం మరింత పెరుగుతుందని, అందువల్ల పోలీసులు చట్టాలను దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ న్యాయవాదులు జమీల్, డి.నర్సాజి, సంపత్ కుమార్, నజీరిద్దీన్, మామిడి బాలయ్య, ప్రమీల, గుర్రం వెంకటరెడ్డి, భువనగిరి రవి,లింగస్వామి ఎండి. రైముద్దీన్, కార్తీక్, అజ్మీర్‌ఖాన్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ,ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యులను సన్మానించారు. నకిరేకల్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్, నలోగ్స్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాపోలు మంజులతో పాటు పలువురు వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ ఉప్పల వెంకటరమణ, క్లబ్ అధ్యక్షుడు బచ్చుపల్లి ప్రకాష్ రావు, వ్యవ స్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, కార్యదర్శి ఆడెపుకృష్ణమూర్తి, ఎస్.రామ్మోహన్‌రావు, బొల్లంకృష్ణమూర్తి, ఎల్లపురెడ్డి యాద గిరిరెడ్డి, సూర్యకుమార్, రేపాలసతీష్, బ్రహ్మదేవర రమేష్, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, కందాల శోభారెడ్డి, కార్యదర్శి పద్మజ, కోశాధికారి రఘునమ్మ, కడారి అనిత, గోలి మంజుల పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి బస్సు డిపోకు మంచి రోజులు రాబోతున్నాయి

- ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్సు డిపోకు మంచి రోజులు రాబోతున్నాయని, ఆర్టీసీ సిబ్బంది కార్మికులు సమిష్టిగా పనిచేసి డిపోను అభివృద్ధి చేయాలని రీజినల్ మేనేజర్ రాజశేఖర్ పేర్కొన్నారు. ఆర్టీసీ నల్లగొండ ఆర్ ఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి నార్కట్‌పల్లి బస్ డిపోకు సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. డిపో ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నర్సింహ, ఎంపీ.చారి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

భారత న్యాయ సంహిత ఇతరచట్టాలను నిలిపివేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,భారతీయ సాక్ష్య ఆదినీయం చట్టాల అమలును నిలుపుదల చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలను నిలిపివేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్‌స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షసంహిత, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష్య ఆదినీయం చట్టాలను తీసుకువచ్చిందన్నారు. 2022 సంవత్సరంలో సుప్రీంకోర్టు కొట్టివేసిన దేశద్రోహం సెక్షన్ ని రాజ ద్రోహం పేరుతో మోడీ ప్రభుత్వం భారత న్యాయ సంహిత లో తీసుకువచ్చిందనీ తెలియజేశారు. అరెస్టు సందర్భంగా చేతులకు బేడీలు వేయడాన్ని పునరుద్ధరించటం జరిగిందని ,తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న ప్రస్తుత నిబంధనలను తొలగించి పోలీసులు విచారణ తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు.ఇలాంటి అనేక అంశాలు భారత న్యాయ సంహిత చట్టంలో ఉన్నాయన్నారు.ఈ చట్టాలు దేశవ్యాప్తంగా జులై 01 నుండి అమలులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.పేదవాడికి ,సాధారణ ప్రజలకు ,రాజకీయాలలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి,దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఈ చట్టాలపైన న్యాయమూర్తులు,మేధావులు,క్రిమినల్ లాయర్స్,ప్రజా, పౌర సంఘాలతో దర్యాప్తు సంస్థలతో విస్తృతమైన చర్చ జరిపిన తర్వాత అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా నాయకులు సిహెచ్ శ్రీనివాస్, ఉగ్గి బాలరాజు, జంగయ్య, రమేష్, ప్రసాద్, సురేష్, మహేష్ పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం

నవతెలంగాణ-నల్గొండడెస్క్



50 ఏండ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ద్వారా నెలకు 6 వేల పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ భవననిర్మాణ రంగంలో కార్మికులకు గుర్తింపు కార్డులు తీసుకునేటప్పుడు, వివిధ సంక్షేమ పథకాలకు అప్లై చేసుకునేటప్పుడు సర్వర్ నెట్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.గతంలో కార్మికుడి కార్డు విషయం ఏ స్టేజిలో ఉందో తెలుసుకోవడానికి ఒక యాప్ ఉండేదని ఈ మధ్యకాలంలో యాప్ పని చేయడం లేదని దాని వెంటనే పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంలో కార్డుదారులు ఒకరు మాత్రమే మీ సేవలో తంబు వేసే పద్ధతి ఉండేదని ఇప్పుడు లబ్దిదారులతో పాటు బాలింతరాలు తంబువేయాలని నిర్ణయించడం వలన మీసేవ దగ్గర చిన్న పిల్లలతో గంటల తరబడి నిలబడాల్సి వస్తుందన్నారు.మీ సేవలో టెంపరరీ డిజేబుల్ క్లెయిమ్స్ దరఖాస్తు కావడంలేదన్నారు. ఆధార్ అప్డేట్ రెన్యువల్ అప్డేట్ ఎల్ఓలకు అనుమతివ్వాలని కోరారు. కార్మిక శాఖలో ఖాళీ పోస్టుల కారణంగా లబ్ధిదారుల దరఖాస్తులు విచారణ, మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ అధ్యక్షులు సలివోజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభుచారి, ఉపాధ్యక్షులు ఎండి. శంషుద్దీన్, కావునపల్లి సురేష్, మారోజు బ్రహ్మచారి, గడగోజు వెంకటాచారి, మోపురి వెంకటాచారి, పోలోజు వెంకటాచారి, సత్యనారాయణచారి, మహేష్ చారి పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో కనీస మద్దతు ధర చట్టం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

పార్లమెంట్‌లో కనీస మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు.సోమవారం మునుగోడు మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పంటల మద్దతు ధరలు సహేతుకంగా లేవన్నారు.పెరుగుతున్న వ్యవసాయ వ్యవసాయరైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదన్నారు.గతేడాది నిర్ణయించిన ధరలపై ఐదు నుంచి ఏడు శాతం మాత్రమే పెంచారని తెలిపారు. అదే సందర్భంలో వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 20 నుంచి 22 శాతం పెరిగిందన్నారు.వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి చూపి, దానికి 50 శాతం కలిపి ధరలు ప్రకటించిందన్నారు. ధరల నిర్ణయాక కమిషన్ రికమండేషన్లను ప్రధాని నేతృత్వంలో క్యాబినెట్ కమిటీ పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,కేరళ తరహాలో 'ధరల నిర్ణయాక కమిషన్ '(సిఏసిపి) వేసి రాష్ట్రంలో పండే అన్ని పంటలకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలన్నారు. కూరగాయలతో పాటు పండ్లకు కూడా మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. దీంతో నిర్ణయించిన ధరలను అమలు జరపడం రైతులకు వీలు అవుతుందని ఆయన సూచించారు. ధరలు నిర్ణయించడంతోపాటు నిర్ణయించిన ధరలను అమలు జరిపేలా చర్యలు తీసుకోవాలని కంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందురైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలన్నారు.అన్ని పంటలకు బోనస్ కూడా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో, జిఎం పీస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, వరికుప్పల ముత్యాలు, యాసరాణి శీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య జేరిపోతుల ధనంజయ గౌడ్, హనుమయ్య, జి నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గ్రామానికి బస్సులు నడపాలి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ప్రతి గ్రామానికి నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులతో కలసి స్థానిక సుభాష్ సెంటర్ లో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులు మండల కేంద్రంలో ఉండే ప్రభుత్వ విద్యా సంస్థలను కాదని దూర ప్రాంతాలకి వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.కొంత మంది ప్రయివేటు వాహనాలను ఆశ్రయించలేక చదువుకు దూరమవుతున్నారన్నారు.నిత్యం వేలాది మంది మండల కేంద్రానికి, దూరప్రాంతాలకు వెళ్ళే వారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవల్సివస్తుందని, బస్సులు నడవకపోతే రామన్నపేట ప్రాంతంలో గ్రామాల విద్యార్థులు విద్యకు దూరమై తమ భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, గట్టు నరేష్, శివ, మణిచందన్, సన్ని, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-మునగాల

ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో రోడ్లు మొత్తం బురదమయంగా మారి గుంతలు ఏర్పడ్డాయని వాటికి మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా, మశీదు కమిటీ సభ్యులు లతీఫ్ తెలిపారు. సోమవారం గ్రామంలోని రోడ్లను పరిశీలించి వారు మాట్లాడారు. బొడ్రాయి సెంటర్, పేర్ల సావడి, జెండా సెంటర్, జగన్నాధపురం నుంచి రేపాల పోయో సెంటర్లలో రెండు ఫీట్ల లోతున వర్షపు నీరు నిలబడి వుంటుందని చెప్పారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లపై నీరు నిలవటంతో దోమల ఉధృతి పెరిగిందన్నారు. ఫలితంగా ప్రజలకు డెంగీ జ్వరాల భారిన పడే అవకాశం వుందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని తక్షణమే రోడ్లు మరమ్మతు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె నాగుల మీరా నబి సాహెబ్ ఎస్కే రంజాన్ జాన్ సైదా, ఎస్ కే ఖాధర్, సైదులు, మీరా సాహెబ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



బుడిగజంగాల కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బుడిగజంగాల కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం జంగాల కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భావనాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సొంటెం కవిత,వార్డు కౌన్సిలర్ సమంతారెడ్డి, వెంకటేశ్వరరాజు, ఎంఏ ఎజాజ్, నీలం పద్మా వెంకటస్వామి, మామిడాల నరసింహులు,బండవీర మల్లయ్య, గాదె సోమిరెడ్డి, తుంగ కుమార్, వల్లెపు ఉప్పలయ్య,ఆకుల సోమేశ్వరరావు, గంధమల్ల కర్ణాకర్,అఖిల్,సురేష్,ఐలయ్య, వానరాశి నరసింహులు, పత్తి ఎల్లయ్య, మైసయ్య, నూనె ఉప్పలయ్య యాదగిరి పాల్గొన్నారు.

పాలసంఘం చైర్మెన్‌గా బిక్కి శ్రీను

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

మదర్‌డెయిరీ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్‌గా నాంపల్లి మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన బిక్కిశ్రీను అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థికి ఒక్క ఓటు దక్కకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజగోపాల్ రెడ్డి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల సహకారంతో పాల సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సంఘం డైరెక్టర్లుగా సోమిరెడ్డి సోమయ్య సభ్యులుగా ఊట్కూరు గోపి నరాల అశోక్ మల్లెపాక వెంకటమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంపెల్లి శ్రీను కె.సోమయ్య ఉపేందర్ శివ పాల్గొన్నారు.



రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలని కోరుతూ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు, బ్యానర్లతో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మద్దతు ధరలు ప్రజలకు అనుకూలంగా లేవన్నారు.పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదని, నిర్ణయాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది నిర్ణయించిన ధరల పై ఐదు నుంచి ఏడు శాతం మాత్రమే పెంచారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ తరహాలో రాష్ట్రంలో ధరల నిర్ణయాక కమిషన్ (సిఏసిపి) లో అన్ని పంటలకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూరగాయలతో పాటు పండ్లకు కూడా మద్దతు ధరను నిర్ణయించాలి. నిర్ణయించిన ధరలను అమలు జరిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.. వ్యవసాయంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించడం కోసం పార్లమెంట్ లో చట్టం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, రైతుసంఘం జిల్లా నాయకులు ఐతరాజు నర్సింహ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్,కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, యాదగిరిరెడ్డి, దండు నాగరాజు, శ్రీను అలుగుబెల్లి లింగారెడ్డి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ(ఎం) జిలా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని, సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.ఈ ప్రాదమిక ఆరోగ్య కేంద్రానికి దాదాపు రోజుకు వంద మంది అవుట్ పెషేంట్లు వస్తుంటారని, పేరుకు ముగ్గురు డాక్టర్లున్నా కేవలం ఒక్కరు మాతమే విధులు నిర్వహిస్తున్నారని, ల్యాబ్ టెక్నిషియన్లు ఇద్దరు ఉండాల్సి ఉన్నా, ఒక్కరు డిపిటేషన్ పై వెళ్లగా, ఉన్న ఒక్కరు కూడా, తన సోంత ల్యాబ్ నడుపుతూ, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాడన్నారు.పీహెచ్‌సీ పక్కన ఆయుర్వేద ఆస్పత్రి ఉన్నా, డాక్టర్ డిప్యూటేషన్‌పై వెళ్లి, సంవత్సరం గడచినా, పార్మిస్ట్, అటెండర్‌తోనే, అరకొర వైద్యం అందిస్తుంన్నారని, మంచి నీటి వసతి లేదని, పెషేంట్ వేటింగ్ హాల్, సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. మీటింగ్ హాలు నిర్మాణం సగంలోనే నిలిచి పోయిందని, బాత్ రూమ్స్, టాయిలెట్స్, నీటి వసతి లాంటి అనేక సమస్యలతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఎమ్మెల్యే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి, ఉన్న సమస్యలను పరిష్కరించి , ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, ముప్పై పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమిటి యాదయ్య, మెతుకు అంజయ్య, కొంపల్లి గంగయ్య, మాంద్రా చంద్రయ్య, కందుకూరి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



సాధారణ కంటి సమస్యలు, నివారణా చికిత్సలు

- అమర్‌నాథ్ కంటి వైద్యశాల భువనగిరి నిర్వాహకులు డాక్టర్ అమర్‌నాథ్

నవతెలంగాణ-భువనగిరి

కంటి సమస్యలకు కారణం?

మీ కళ్ళు ప్రపంచాన్ని చూడడానికి విండో వంటివి. వాటికి సమస్యలు ప్రారంభం అయినప్పుడు, అవి తీవ్రమైన సమస్యలకు కారణం అవుతాయి. అప్పుడు మీ శరీరానికి విశ్రాంతి లేకుండా పోతుంది. మీరు ప్రతిరోజు పనులు చేసుకోవటానికి కంటిచూపు చాలా ప్రధానమైనది. మీకు ప్రధాన కంటి సమస్యలు లేదా ఆందోళనలు ప్రారంభం అయినప్పుడు, మీరు కచ్చితంగా శాశ్వత లేదా సర్కైన రక్షణ లేకుండా హానికరం లేదని నిర్ధారించడానికి ఒక కంటి వైద్యుడుని సంప్రదించాలి. కంటి ముందు మచ్చలు కంటి ముందు మచ్చలు అనేవి మీ కళ్ళ కోసం ఆందోళన కలిగించే విషయమే. కంటి ముందు మచ్చలు చిన్న మరక లేదా దృష్టికి మీ ఫీల్డ్ అంతటా ఫ్లోట్ మచ్చలుగా ఉంటాయి. కొన్ని కంటి ఫ్లోటర్స్ మీ దృష్టిలో నీడలుగా కనబడతాయి.నిజానికి కంటి ముందు మచ్చలు మీ కంటి ద్రవంలోనే ఉంటాయి, కాబట్టి మీరు కదిలినప్పుడు అవి కూడా కదులుతాయి. మీరు వాటిని చూడటం, వాటిని అక్కడ గుర్తించడానికి ప్రయత్నిస్తే, అవి మీ కన్ను కదలడం కారణంగా దృష్టి బయటకు వెళ్తుంది.ఇవి ఒకటి లేదా రెండు కళ్ళలోను ఉండవచ్చు. కంటిలో ఫ్లోటర్స్ అనేవి వయస్సు-సంబంధిత మార్పులు వలన,కంటి ద్రవభాగం నిర్మాణం వలన,గాజువంటి హ్యూమర్,వ్యర్థాల వలన వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కంటి ముందు మచ్చలు కంటిగాయాలు, కంటి కణితులు వలన సంభవించవచ్చు.కంటి ముందు మచ్చలకు శస్త్రచికిత్స అవసరం లేదు.మీ దృష్టి స్పష్టతకు ఇబ్బందిగా ఉంటే అప్పుడు లేజర్ చికిత్స చేయించుకోవచ్చు. శుభ్రమైన ఉప్పు పరిష్కారంతో ద్రవంను భర్తీ చేయవచ్చు. ఆ తరువాత కంటి ద్వారా సహజంగా భర్తీ చేయొచ్చు.షాకింగ్ స్టడీ ప్లాస్టిక్ బాటిల్లోని నీళ్ళుతాగితే , షుగర్ వ్యాధి ముప్పు పెరుగుతుంది?



పొడికండ్లు ఎలా సంభవిస్తాయి?

మరొక కంటి ఆందోళనగా పొడి కళ్ళు అని చెప్పవచ్చు. కంటి లూబ్రికేట్‌గా కంటిని ఉంచేందుకు తగినంత కన్నీళ్లు నిర్వహించడం లేదని అర్థం. కన్ను మంట, చాలా అసౌకర్యంగా ఉంటుంది. పొడి కళ్ళు అనేవి ఎక్కువగా కంప్యూటర్ వాడకం లేదా చాలా ఎక్కువగా బయట గాలి నుండి సంభవించవచ్చు. పొడి కళ్ళ చికిత్సకు సాదారణంగా బయట తీసుకున్న కంటి డ్రాప్స్ వేసుకుంటే సరిపోతుంది. కానీ ఈ సమస్య దీర్ఘకాలికంగా ఉంటే, చికిత్స ప్రణాళికలో పారుదల రంధ్రాలను పూరించే శస్త్రచికిత్స చేయాలి.

కండ్లకలక ఇబ్బందులు?

కండ్లకలక అనేది కంటికి బాధాకరమైన దురద,ఎరుపునకు కారణమయ్యే మరొక కంటి పరిస్థితి. ఈ పరిస్థితిలో కంటికి,కనురెప్పలకు వాపు కలుగుతుంది. సాధారణ కండ్లకలక సామాన్యంగా పుప్పొడి, దుమ్ము వలన కలుగుతుంది. దీనిని అలెర్జిక్ కంజక్టివిటిస్ అంటారు. ఈ రుగ్మతను కంటి చుక్కల ద్వారా నయం చేయొచ్చు.

కంటి రాపిడి సమస్యలు?

కంటి రాపిడి అనేది కార్నియా గీతలు, ధూళి లేదా కళ్లద్దాలు వలన కూడా సంభవించవచ్చు.సరిగా చికిత్స చేయకపోతే రాపిడి పూతలకు దారితీస్తుంది. చెత్తను కలిగించు పనులను చేసినప్పుడు,పచ్చికలో ఉన్నప్పుడు, ఆకాశంలో గాలి ఉన్నప్పుడు సన్‌గ్లాసెస్, గాగుల్స్ ధరించటం ద్వారా నివారించవచ్చు. రాపిడికి ఒక సంక్రమణ కారణమైతే, రాపిడి చికిత్సకు యాంటీబయాటిక్స్ ఉపయోగించొచ్చు.

శుక్లాలు ఎలా వస్తాయి?

శుక్లాలు కంటిగుడ్డు యొక్క లెన్స్ తెలుపు, మేఘావృతమ్కైన నిక్షేపాలుగా ఉంటాయి. ఇది ఎండలో ఎక్కువగా తిరగటం,ధూమపానం, అధిక రక్తపోటు మరియు అధిక బ్లడ్ షుగర్ వంటి కారణాల వలన కలుగుతుంది. మేఘావృతం దృష్టి మీ రోజువారీ జీవితాన్ని అడ్డుకొంటుంది. అలాగే రాత్రి దృష్టిని తీవ్రంగా అడ్డుకొంటుంది.అంతేకాక శుక్లాలు, ద్వంద్వ దృష్టికి కారణం కావచ్చు. కంటిశుక్లం శస్త్రచికిత్సలో మేఘాల నిక్షేపాలను తొలగిస్తే గణనీయంగా మీ దృష్టిని మెరుగుపర్చవచ్చు.కండ్లు అనేవి మీ రోజువారీ కార్యక్రమాలకు చాలా ముఖ్యమైనవి.మీరు దృష్టి నష్టం,బలహీనతను నిరోధించి మీ కళ్ళను ఆరోగ్యకరంగా ఉంచడం ముఖ్యం.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం గ్రామీణ వైద్యులను, చక్కటి విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుప్రియ సేవలను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్,ఎంపీడీవో నాగవేణి,ఎంపీఓ దినకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ డాక్టర్ సుప్రియను సత్కరించి ప్రశంసించారు. రాజపేట పట్టణంలోని గ్రామీణ వైద్యులు డాక్టర్ చింతల రవీందర్, బోగ దివాకర్, ఠాగూర్ కిషన్ సింగ్, భోగ జ్ఞానేందర్, సకినాల లక్ష్మణ్, శ్రీనివాసులు, చెడదీపు సురేష్, పొన్నరాజు, ఆంజనేయులు, బొడ్డు లక్ష్మణ్, చిన్నం చంద్రశేఖర్, మెడికల్ షాప్ లకు చెందిన నంగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాసులు లను రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ చేనేత శాలువా కప్పియాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

- నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట

ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి, మెగా డీఎస్సీ ద్వారా 24 వేల ఉద్యోగాలతో భర్తీ చేసి డిసెంబర్‌లో పరీక్ష నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సమీపంలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిర్వహించిన శాంతియుత ధర్నాలో వారు మాట్లాడారు. డీఎస్సీ పరీక్షలకు డిసెంబర్ వరకు సమయం పొడిగించాలని, 3వేల గ్రూప్-3 ఉద్యోగాలను, 2వేల గ్రూప్-2 ఉద్యోగాలను భర్తీ చేయాలని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఆటంకంగా పరిణమించిన 46 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు హయాంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని నిరుద్యోగులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. గాంధీ ఆసుపత్రి వద్ద నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్‌కు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల హామీలో ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న, జేఏసీ నాయకులు పి శ్రీనివాస్, వి శ్రవణ్ పి నరేష్, సిహెచ్, విఠల్, సత్య, భవానీ, జ్యోత్స్న, నజియా పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన భవననిర్మాణ కార్మికుడు మంద ఉపేందర్ మృతి చెందగా అతని కుటుంబానికి తోటి కార్మికులు రూ.30 వేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు ఒగ్గు సైదులు మాట్లాడారు. నామవరం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు రూ.7200, రాఘవపురం గ్రామ కార్మికులు రూ.1500, విభాల పురం కార్మికులు రూ.4వేలు, మామిళ్లగూడెం కార్మికులు రూ.3 వేలు, మోతే కార్మికులు రూ.2600, తుమ్మలపల్లి కార్మికులు రూ.11500 అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఇక భవిష్యత్తులో తోటి కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు ఆర్థిక సాయం అందజేసిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ డి శ్రీనివాస్ సంఘం మండల ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు నార్ల రంగయ్య కార్మికులు పాల్గొన్నారు.

రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు, సూచనలు సేకరణ ప్రత్యేక సర్వ సభ్య సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై, మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ మహేంద్రనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేండ్లవుతున్నా విద్యార్థుల జీవితాలు నిర్వీర్యమైపోతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నల్గొండ ఎస్ఎఫ్‌డీ విభాగ్ కన్వీనర్ సామల సాయికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం,స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు జూపల్లి శివకుమార్, విజయ్, పవనసిద్ధు, వంశీ, యశ్వంత్, మణి, సాయిలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన పల్లెర్ల మహేష్ దశదినకర్మకు మంగ జమాల్ లక్ష్మీ ఫౌండేషన్ చైర్మెన్, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ 50 కిలోల బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి పల్లెర్ల ఎల్లయ్య దశదినకర్మకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, బాలస్వామి, స్వామి, నర్సింహ, శంకర్, నవీన్, రాజు, యాదగిరి, విజయ్‌కుమార్, బాలస్వామి, భిక్షపతి, పోసయ్య, నగేష్, జమాల్, గోవర్ధన్, ప్రసాద్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు రాబోయే వర్షాకాలంలో వ్యాధులు డెంగ్యూ, కలరా, మలేరియా, అతిసారం వ్యాధులను అరికట్టడానికి గ్రామాలు పారిశుధ్యపనులను సక్రమంగా నిర్వహించాలని, దోమల నివారణకు గ్రామాలలో ఫాగింగ్ చేయించాలని, ఎక్కడైనా నీటి నిల్వ ప్రదేశాలు ఉన్నచో అక్కడ ఆయిల్ బాల్స్ వేయాలని, గ్రామంలోని పిచ్చి మొక్కలు రోడ్లకు ఇరువైపులా తొలగించాలని, క్లోరినేషన్ చేయించాలని, ప్రతి వారంరోజులకు శుభ్రం చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి, ఎంపీడీవో నాగవేణి ,ఎంపీఓ దినకర్, మెడికల్ ఆఫీసర్ సుప్రియ, సీహెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నోటుబుక్స్ పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 69వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు డిప్యూటీ మేనేజర్ ఉద్ధం సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్ల కోసం ఉచితంగా ఎకౌంట్లు ఇవ్వబడతాయి అన్నారు. ఈ ఎకౌంట్లు వారి విద్య పూర్తయ్యే వరకు ఉంటాయన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు గృహ రుణాలు వ్యక్తిగత రుణాలు ఇస్తామన్నారు. ఎస్‌బిఐ వార్షికోత్సవం సందర్భంగా తక్కువ వడ్డీకి రుణాల ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వరకాల రాము పోలగానే వెంకటేష్ ప్రధానోపాధ్యాయుడు లతీఫ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో నారాయణపురం గ్రామ శాఖ ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ నూతన కంపెనీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఎండి.ఉమర్ ఫారూఖ్,ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా సురపల్లి జవహర్,కోశాధికారిగా జనగాం దత్తు,సహాయ కార్యదర్శులుగా రాపర్తి గోపి, గవ్వల జంగయ్య,అచ్చిని రవి,సభ్యులుగా బద్దం లింగస్వామి,సోలిపురం తులసీదాస్, మోగుదాల సాయికుమార్,జనగాం రవి కోడూరు నరసింహ తదితరులు ఉన్నారు.

కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు బీజేవైఎం నాయకులు వినతి పత్రం అందజేశారు..వినతిపత్రం అందజేసిన వారిలో ఉప్మాగుల గిరి, కోగూరి శ్రవణ్ తదితరులు ఉన్నారు.

పేరుకే పెద్దాస్పత్రి.. వసతులు లేవు... సిబ్బంది లేరు

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి సిబ్బంది కొరతతో, సౌకర్యల లేమితో, అరకొర సేవలతో పేరుకే పెద్దాస్పత్రిగా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా ఆస్పత్రిలోని సౌకర్యాలు, సిబ్బంది, సేవలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి జిల్లా ఆస్పత్రిలో ముఖ్యంగా ఎక్స్‌రే డిపార్ట్మెంట్‌లో మిషన్ చెడిపోయి సుమారు ఏడాదవుతున్నా దానిని బాగు చేయకుండా, డైరెక్టుగా ఎక్స్‌రే తీస్తున్నారని, దీంతో రేడియాజిస్టులకు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి రోజూ కేవలం 10 నుంచి 15 మంది వరకే ఎక్స్‌రే సేవలు అందిస్తున్నారని, కానీ జిల్లా ఆస్పత్రికి రోజుకు సుమారు 40 నుంచి 50 మంది ఎక్స్‌రే తీయించుకోవడానికి వస్తున్నారని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో, టీ హబ్‌లో, ఎమర్జెన్సీ లో మొత్తం కనీసం ఆరుగురు రేడియోలాజికల్ టెక్నీషియన్స్ ఉండాలన్నారు. ప్రస్తుతం ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు.ఈ సీ జీ టెక్నీషియన్స్ కనీసం ఇద్దరు ఉండాలి, ఒక్కరూ లేరని , రేడియాలజిస్ట్ లతోనే ఈ సీ జీ తీయడానికి ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సీ జీ హాల్లో, ఎక్స్ రే హాల్లో తప్పనిసరిగా ఏసీ ఉండాలి కానీ ఏసీ ఉన్నా , అది పని చేయడం లేదన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న టెక్నీషియన్స్‌కి తప్పనిసరిగా టీ ఎల్డీ బ్యాడ్జెస్(రేడియేషన్ నమోదు తెలిపే పరికరం) ఉండాలి , కానీ ఆస్పత్రిలో వాటి ఊసే లేదన్నారు. రోజుకు 24 గంటలు పనిచేసే టెక్నీషియన్స్ ఉపయోగించుకోవడానికి మరుగుదొడ్లు సైతం లేవంటే ఆస్పత్రి పరిస్థితి మనకు అర్థం అవుతుందన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుటుంబ అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి స్పందించి, తగిన సిబ్బందిని నియమించాలని, సౌకర్యాలు మెరుగు పర్చాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

రోడ్డును యథావిధిగా ఏర్పాటుచేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు విస్తరణ జరుగకుండా యథావిధిగా ఏర్పాటుచేయాలని కోరుతూ సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను వారికి వివరించారు.రోడ్డును యథావిధిగా ఏర్పాటు చేసినట్టయితే ఎవరికీ నష్టం జరుగకుండా ఉంటుందని తెలిపారు. 66 ఫీట్ల రోడ్డు విస్తరణ చేస్తే అందరి ఇండ్లు పోయి రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఇక్కడ ఉన్న గ్రామస్తులంతా వంద సంవత్సరాలకుపైగా జీవనం గడుపుతున్నారని తెలిపారు. బైపాస్ రోడ్డును ఏర్పాటుచేయాలని కోరారు. తహశీల్దార్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డును ఏర్పాటుచేస్తే ఎవరికీ ఆస్తి నష్టం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీషపరమేశ్, బొడిగె అరుణ, నాయకులు చింతకింది అంజయ్యగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఎంఎస్.గౌడ్, డాకోజి యాదగిరి, చెవగోని వెంకటేశ్‌గౌడ్, బొబ్బిళ్ల శ్రీరాములు ఉన్నారు.

నమ్మకమైన సేవలు అందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వినియోగదారులకు నమ్మకమైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల ప్రోప్రైటర్ షేక్ బాబ్జి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాస్ట్ టు కాస్ట్ మెగా ఫ్యామిలీ ఫుట్ వేర్, లేడీస్ బోటిక్ షో రూమ్‌ను మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబుతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. బాబ్జి గత అనేక సంవత్సరాలుగా ఫుట్వేర్ రంగంలో వినియోగదారులకు నమ్మకమైన సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని నూతనంగా ఏర్పాటు చేసిన మూడో బ్రాంచ్ దిన, దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తస్వీర్ పాష, మేనేజర్ షేక్ నసీన్, శరీనా, కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి, శ్రీనివాస్ యాదవ్, కొండల్ రెడ్డి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం ములాయంసింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్యక్షులు మేకల బాలు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 3వ అతిపెద్ద జాతీయ సామజ్వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పార్టీ అధ్యక్షులు సింహాద్రి, వెంకట రాజయ్య, బోనాల విజయ్, మేకల క్రిష్ణ , శ్రీహరి ముదిరాజ్, రాములు పాల్గొన్నారు.

పేదలు, రైతులకు సేవలందించిన అర్జున్ చిరస్మరణీయుడు

నవతెలంగాణ-రాజపేట

నీల అర్జున్ మరణం పార్టీకి ప్రజాసంఘాలకు తీరనిలోటని అతని త్యాగం చిరస్మరణీయమని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి అన్నారు.సోమవారం వెంకటాపురం గ్రామంలో అర్జున్ సంతాప సభ స్థూపావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ అర్జున్ బ్రతుకున్నంత కాలం పార్టీ కోసం పేద ప్రజల కోసం పరితపించాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కార్యదర్శిగడ్డం నాగరాజ్ ధారా భాస్కర్ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, నాయకులు మామిడాల సోమయ్య, మారు జోడు సిద్దేశ్వర్, మామిడాల ప్రవీణ్,అరుణోదయ కళాకారుడు శికిలం కుమారస్వామి, ఇక్కిరి సిద్ధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని తాడువాయి సమీపంలో 65వ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఛత్తీస్గఢ్‌కు చెందిన గజేంద్ర(26) మరియు లచిన్‌లు బోర్ మిషన్‌లో వర్కర్‌గా పనిచేస్తున్నారు. వీరిరువురు రహదారిపై నడు చుకుంటూ వెళ్తుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్ళుతున్న కారు ఢీకొట్టడంతో గజేంద్ర అక్కడి క్కడే మృతి చెందారు. కాగా లచిన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య సహాయం కోసం సూర్యాపేట తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. బోర్ ఓనర్ సూడి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

సిరిపురంలో కోతికి అంత్యక్రియలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం వానరం ప్రమాదవశాత్తు మృతి చెందడంతో గ్రామంలోని దాసరధి సేవాసమితి, గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో అంత్యక్రియఋఐ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ తుంగ యాదగిరి, గాదె సాయిలు, సిలివేరు సురేష్, బల్గూరి అంబేద్కర్, మాజీ వార్డు సభ్యులు, సేవాసమితి అధ్యక్షులు పగుడాల శివగణేష్, కంకల మల్లేష్, కూరేళ్ల ఉపేంద్రాచారి, మోటే సైదులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ప్రజావాణిలో 29 దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

కలెక్టర్ ప్రతిష్టాత్మక చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం చండూరు మండలం నుండి వివిధ శాఖల నుండి 29 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో అనురాధ, మున్సిపల్ కమిషనర్ మాణిక్‌కరణ్ తెలిపారు.మండల వాసులు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, సూపరింటెండెంట్ మురళీధర్, మండల వ్యవసాయ అధికారి రేవతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

చిట్యాల మండలంలోని అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేములవీరేశంకు నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

డీసీసీబీ చైర్మెన్‌ను అభినందించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ నూతన చైర్మెన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాసరెడ్డిని సోమవారం నకిరేకల్ పట్టణానికి చెందిన, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ అభినందించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్గొండడెస్క్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయాంబర్స్‌మెంట నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు.ఈవిషయమై సోమవారం డీఆర్ఓ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ, నాయకులు చంటి, సాయిరాం పాల్గొన్నారు.

అంతటి నర్సింహ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంతటి నర్సింహ జన్మదినం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే వేములవీరేశం శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, గద్దర్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ,వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ-శాలిగౌరారం

వైద్యులు దేవుళ్ళతో సమానమని శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ అన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా శాలిగౌరారంలోని PHC డాక్టర్లు సూర్య శిల్ప, ఆయుర్వేదిక్ డాక్టర్ వాసంతి, వెటర్నరీ డాక్టర్ శరణ్యలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ కోశాధికారి వడ్లకొండ బిక్షం, సభ్యులు గుండ్ల రామ్మూర్తి, జోగు శ్రీనివాసులు, బల్లెం ప్రణయ్ తరంగ్, గండూరి విజయ,హెల్త్ సిబ్బంది యాదగిరి, మొల్గురి భాస్కర్, మరియా తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుణమోని అంజయ్య గత కొద్ది రోజుల క్రితం ఘసిరాం తండా సమీపంలోని సాగర్ రోడ్డు దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాద్ లోని సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సోమవారం హైద్రాబాద్‌లోని సాయిసంజీవిని ఆసుపత్రికి చేరుకోని బాధితున్ని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. వారి వెంట తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, రామవత్ రవి పాల్గొన్నారు.

సహృదయ అనాథ వృద్ధాశ్రమానికి మారుతివ్యాన్ బహూకరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హైదరాబాద్ కోటిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోకల్ హెడ్ఆఫీస్ వారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి లోగల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అత్యవసర వైద్య సేవలకోసం వారికి అందుబాటులో ఉండేందుకు 'మారుతి ఈసీఓ వ్యాన్'ను ఆశ్రమ నిర్వాహకులు 'యాకూబీ,చోటు'కి చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సహృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు యాకూబీ,చోటు మాట్లాడుతూ ఎస్‌బీఐ సంస్థ సిబ్బంది 15ఏండ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లా,యాదాద్రి భువనగిరి జిల్లా, హైదారాబాద్‌లో గల మా యొక్క 'సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమాలలో' వృద్ధులకు చేస్తున్న సేవలను గుర్తించి ఇక్కడ ఉంటున్న వృద్ధులకు ఈసీఓ వ్యాన్‌తో పాటు,వివిధ రకాల వంట సామగ్రి,బెడ్స్ ఇలా ఎన్నో రకాలుగా మాకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

చిట్యాల మున్సిపాలిటీలోని 2వ వార్డు సుందరయ్య కాలనీ చెందిన పొన్నాల మంగమ్మ మనవడు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిన రూ.10వేల ఆర్థికసాయాన్ని వారి కుటుంబసభ్యులకు సోమవారం కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కృష్ణ, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, సాగర్ల గోవర్ధన్, బొబ్బలి రాంరెడ్డి, ఎల్ల మల్లేష్, కొసనం అశోక్, గుంటోజు శ్రీనివాస్ చారి, సిలువేరు శేఖర్, పీట్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30,31వ తేదీలలో..
ఎన్‌పీఆర్డీ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయండి

- సుర్పంగ ప్రకాష్,వనం ఉపేందర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



జులై 30, 31వ తేదీలలో నిర్వహించనున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురుపంగా ప్రకాష్, వనం ఉపేందర్ అన్నారు. ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారని, ఘనంకలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక ఘనంకాల విభాగం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 8శాతం మంది బహుళ వైకల్యాం కలిగి ఉన్నారని అన్నారు. 76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో,24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వయేతార సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. కవి, రచయిత, బాధిరుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 144వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాపితంగా జరుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు మాటూర్ బాలరాజు, ఎన్‌పీఆర్డీ జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, గౌరవ అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు కొలనుపాక నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ నరసింహ, మాటూరు ఐలయ్య, జట్టంగి కొమరయ్య, సిహెచ్ జ్యోతి ,ఎస్ ఈశ్వర్ ,రంగాపురం గీత,మాటూరు మహేందర్, సురుకండి పౌలు, చిన్న రాజేష్ ,అమీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

- కలెక్టర్ నారాయణరెడ్డి
- ప్రజావాణిలో 16 ఆర్జీలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రూపొందించినట్లు కలెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా కలెక్టర్ అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను విని నిర్ణీత కాలవ్యవధిలో వాటిని పరిష్కరించాలని సంబంధిత మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామం లో పరిధిలోని ప్రజలందరూ పాల్గొనే విధంగా వచ్చే గురువారం నుండి అన్ని జి.పి లో గ్రామపంచాయతీ స్థాయి ప్రజావాణిని ప్రారంభించాలని మండల స్థాయి అధికారులు , పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి ప్రసంగించారు. సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.



ప్రజావాణిలో 16 ఆర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఏర్పాటైన ప్రజావాణికి రెండవ సారీ జరిగిన కార్యక్రమంలో కేవలం 16 ఆర్జీలు మాత్రమే వచ్చాయి. గత వారంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి 36 ఆర్జీలు రాగా ఈ వారం అందులో సగం కూడా రాలేదు.మొత్తం అర్జీలు 16, అందులో రెవెన్యూ 13, ఇతరులు: 3 వచ్చినట్లు ఎంపీడీవో ఉమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ ఆజాంఖాన్, మండల స్థాయి అధికారులు కుకుట్ల నరసింహ, ఎడవల్లి గిరి ప్రసాద్, వైద్యాధికారులు రామకృష్ణ , రవి, జోష్ణ,ఏఈలు సంతోష్, అరుణ్, మోహన్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీరవెల్లిలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీకి శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ (5.00లక్షలు) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మెన్ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సత్తిరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

4న దొడ్డి కొమురయ్య వర్ధంతిని గ్రామగ్రామాన నిర్వహించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 14న దొడ్డి కొమురయ్య వర్ధంతిని గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. సోమవారం భువనగిరిలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం సమావేశం దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించగా ఆయన హాజరై, మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామ గ్రామాన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్న క్రమంలో దొడ్డి కొమురయ్య ప్రస్తుత జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడివెండి గ్రామంలో జానకమ్మ దొరసాని గూండాలు జరిపిన దాడిలో అమరుడయ్యారన్నారు.గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించి దేశానికే గర్వకారణంగా ఆదర్శంగా నిలిచిన వారి చరిత్రను యువతకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి, మద్దెపురం బాలనర్సయ్య, కల్లూరి నగేష్, జిల్లా సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుభరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుభరోసా పథకంపై ప్రజల అభిప్రాయ సేకరణ డీసీఓ పద్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చేదేళ్ళ పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతుబంధు పథకంపై ప్రజల అభిప్రాయాలు సేకరించి మాట్లాడారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నామని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు బంధును 10 ఎకరాల వరకే పరిమితం చేయాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా సహకార సంఘం డిప్యూటీ రిజిస్టర్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, డైరెక్టర్లు మచ్చ భద్రయ్య, గూడపూరి రవి, పైఏసిఎస్ సెక్రటరీ సోమ్లా నాయక్, ఏఈఓలు సంధ్య, మనోజ్, సుష్మ, రేణుక, అనంతారం పిఏసిఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ మామిడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ సైదులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

మునగాల: సాగు చేసే పంట భూములకే రైతు భరోసా పథకం వర్తింపజేయాలని పలువురు రైతులు కోరారు. సోమవారం మునగాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు బందు పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. సంఘ అధ్యక్షులు కందిబండ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి డిప్యూటీ రిజిస్టార్ పద్మ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాణోతు క్రిష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి బాణోత్ అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ క్లస్టర్ ముస్తఫా, సంఘ డైరెక్టర్ లు శ్రీ వీరభద్ర రా వు,భూక్యా చంద్రు, సంఘం సిఇఒ రాజులు బసవయ్య, వివిధ గ్రా మాల రైతులు గోపిరెడ్డి కోటి రెడ్డి, కాసర్ల రంగారావు, ఉప్పుల యు గందర్ రెడ్డి, కాసాని వీరయ్య, రణ బోతు వీరారెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా 10 ఎకరాల వరకు సాగు భూమి కలిగిన రైతులకు మాత్రమే ఇవ్వాలని అధిక భాగం రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు ఏడిఏ సంధ్యారాణి తెలిపారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతుభరోసా విధివిధానాలపై సంఘ సభ్యులతో, రైతులతో నిర్వహించిన అభిప్రాయ సేకరణ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మెన్ కొప్పుల రామ్ రెడ్డి, డైరెక్టర్లు నూకల వెంకటరెడ్డి, కట్టా సత్యనారాయణరెడ్డి, దేవులపల్లి శంకరాచారి, చందమల్ల వెంకన్న, మండల వ్యవసాయ అధికారి జావీద్, సీనియర్ ఇన్స్పెక్టర్ చంద్రకళ, సహకార సంఘం జూనియర్ ఇన్స్పెక్టర్ సంధ్యారాణి, ఏఈఓ నాగరాజు, సీఈవో శ్రీనివాస్, స్టాఫ్ అసిస్టెంట్ తాటికొండ రామచంద్రారెడ్డి, రైతులు వేముల ఫ్రాన్సిస్, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పోరెడ్డి బాలిరెడ్డి, పోరెడ్డి అమృతారెడ్డి, రావిరాల శ్రీను, సిరికొండ సత్యనారాయణ, సిరికొండ బుచ్చయ్య, నాగేశ్వరరావు, ఎడవెల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.